

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

కాలేజీ యాజమాన్యం వేధింపులకు విద్యార్థి ఆత్మహత్య



- మీర్‌పేట్‌లో ఘటన
- సూసైడ్ నోట్ రాసి ఉరేసుకున్న బాలుడు

వివరాలు మెయిన్‌లో..

పోరాట పటిమ చూపిన ఘన చరిత్ర ఏఐటీయూసీది



- ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్‌రెడ్డి

12లో..

తమ్మీ బాగున్నావా...
ఇంట్లో వారెలా ఉన్నారు..

- ఆప్యాయంగా పలకరింపులు..
- ఎన్నడూ లేనిది ప్రతీ ఒక్కరికి గౌరవం
- కార్యకర్తలకు గుర్తింపు
- ప్రజలకు దగ్గరయ్యేందుకు అన్ని మార్గాలను ఎంచుకుంటున్న నాయకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికలు సమీపిస్తుండడంతో నగరంలో అభ్యర్థుల ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో బడా నాయకులనుంచి చిన్నాచితకా నాయకుల వరకు ప్రచారంలో పాల్గొం టున్నారు. ఈ క్రమంలో ఎన్నడుపట్టించుకోని వారిని సైతం ఆప్యాయంగా పలకరిస్తున్నారు. తమ్ముడు బాగున్నావా... అమ్మానానా ఎలావు న్నారు అంటూ యోగక్షేమాలను అడిగి తెలుసు కుంటూన్నారు. ఈ క్రమంలో సామాన్య కార్యకర్తలకు సైతం గౌరవం లభిస్తోంది. ఎన్నడు పట్టించుకోని(గుర్తించని) నాయకులు ఈ సారీ మరీ పట్టిపట్టి పలకరిస్తుడడంతో కార్యర్తలు ఓక్కింత ఆశ్చార్యానికి గురవు తున్నారు. ఇతర పార్టీవారు పలకరించక ముందే మరో పార్టీవారు మచ్చిక చేసుకుం టున్నారు. దాంతో ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు లభిస్తోంది.

గడప... గడపకు ప్రచారం

ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థులు ప్రతి గడపకు వెళ్లేలా ప్లాన్ చేసుకు న్నారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. ప్రత్యర్థులు గట్టిపోటీ ఇచ్చేప్రాంతాల్లో జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఒక్కటికి రెండు సార్లు వెళ్లి మరీ పలకరిస్తున్నారు. అంతేకాకుండా ప్రజలకు దగ్గరయ్యేందుకు అన్ని మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇందుకు రూ.కోట్లలో ఖర్చుపెట్టేందుకు వెనకాడడం లేదు. సోషల్ మీడియాలో సైతం జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎక్కడిక్కడ, ఏ డివిజన్‌కా డివిజన్ పరిధిలో

మిగతా 2లో...

ఇప్పటివరకు రూ.44 కోట్లు సీజ్

- సభలు, ర్యాలీలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రూ.44కోట్లు సీజ్ చేసినట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవా లన్నారు. ఎన్నికల నియమావళిలో భాగంగా రాజకీయ పార్టీలు ఇతర పార్టీల పాలసీలు, కార్యక్రమాలను, గత రికార్డు లను, పనులను విమర్శించకూడదు అని తెలిపారు. నోటిఫికేషన్ తేదీ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని తెలిపారు. ప్రచారంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే స్థలం, సమయం తదితర వివరాలను స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. లౌడ్ స్పీకర్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు ఎవరైనా సభలో ఆటంకం కలిగించిన పోలీసు అధికారుల సహాయం తీసుకోవాలని తెలిపారు. ప్రచారంలో పాల్గొనే కార్యకర్తలు బ్యాడ్జెస్, ఐడెంటి కార్డు లు కలిగి ఉండాలని తెలిపారు. రాజకీయ నాయకులు పంపిణీ చేసే ఓటరు స్లిప్ లో ఎటువంటి సింబల్ గానీ, పార్టీ గుర్తు ఉండకూడదని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు రాజకీయ నాయ కులు ఎలక్షన్ కమిషన్ పరిశీలకులకు, రిటర్నింగ్ అధికారి కి, జోనల్, సెక్టర్ మెజిస్ట్రేట్ కు, సి.ఇ.ఓ, ఈ.సి.ఐ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రచా రంలో కుల, మత, వర్గాల పై ఓటర్లను ఓట్లు అడగకూడదని తెలిపారు. కుల, మత, భాష లను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయకూ డదని అన్నారు. ప్రార్థన స్థలంలో ఎటువంటి ప్రచారం నిర్వహించకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపు రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్లకు ఉచితాలు అందించకూడదని చెప్పారు.

మిగతా 11లో

తాగునీటి సమస్య పరిష్కరించాలి



- సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య
- అధికారులకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ,నిజాంపేట్ ,బాచుపల్లి ఏరి యాలో మంచి నీటి సమస్యను పరిష్కరిం చాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ బోర్డ్ మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచినీటి సరఫరా తగ్గి ప్రజలు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రగతి నగర్‌లోని 9 డివిజన్‌లు, నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో మూడు డివిజన్‌లు, బాచుపల్లి ఏరియాలో మూడు డివిజన్‌ల పరిధిలోని ప్రజలు తీవ్రమైన మంచినీటి కటకటను ఎదుర్కొంటున్నారన్నారు. వాటర్ వర్క్ మున్సిపల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మంచినీటి సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని తెలిపారు. మంచినీటి నిల్వలకు కావలసిన సంపులు నిర్మాణం, నీటి పంపులు మోటారు నూతనంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. కావున అధికారులు సమస్యను పరిష్కారం చేసి ప్రజలకు మంచినీరు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కమిటీ నాయకులు ఎం చంద్రశేఖర్, ఎన్ బాలపీరు, డి. మల్లికార్జున్, వి. కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవం



- ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్
- 1024 మంది విద్యార్థులకు పీహెచ్డీ పట్టాలు
- 57 మందికి గోల్డ్ మెడల్స్

4లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

'ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక'





నవతెలంగాణ-హిమాయత్ నగర్

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర 2వ మహా సభలు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ మహా సభల్లో నూతన నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ మప సభలలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరు కాగా, 8 తీర్మాణాలను ఆమోదించినట్లు తెలిపారు.

నూతన కమిటీ : అధ్యక్షుడిగా వలీ ఉల్లా ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా టి.వెంక టేశ్వర్లు, టి.సత్య ప్రసాద్, బిజ్జ శ్రీనివాసులు, చావాండ్ల యుగంధర్, ప్రధాన కార్యదర్శిగా కె.ధర్మేంద్ర, సహాయ కార్యదర్శులుగా నానబాల రామకృష్ణ, లింగం రవి, కనుకుంట్ల శంకర్, కోశాధికారి పేరబోయిన మహేందర్, ఆఫీస్ బేరర్స్ ఆహ్వానితులుగా కొండల్, శ్రీమాన్ లతో పాటు 65 మందిని కౌన్సిల్ సభ్యులుగా, 25 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దాడీ లంబాడిల అభివృద్ధికి హామీ ఇచ్చిన పార్టీలకే మద్దతు

- దాడీ లంబాడీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రుణావత్ రఘు నాయక్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

లంబాడిలో ఉప కులమైన దాడీ లంబాడిల డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని వచ్చే ఎన్నికల్లో హామీ ఇచ్చిన రాజకీయ పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని దాడీ లంబాడి హక్కుల సాధన సమితి (డిఎల్ హెచ్ ఎస్ఎస్) వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రుణావత్ రఘు నాయక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాడీ లంబాడిలు రాష్ట్రంలో ఐదు నుంచి ఆరు లక్షల వరకు జనాభా కలిగి ఉన్నారన్నారు. తమకు ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నప్పటికీ లంబాడిలలో ఉప తెగలైనా దాడీ, డాలియా, సనార్, గోర్, బట్ తదితర ఉప తెగలు అన్ని రంగాలల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉప కులాల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడాలని కోరారు. దాడీ, ఢాల్య అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలన్నింటిలో దాడీలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక నిధులు కేటాయించి సాంస్కృతి, సాంప్రదాయలను కాపాడుతూ చరిత్రను సభ్య సమాజాన్ని తెలియజేయాల న్నారు. తమ డిమాండ్లపై తెలంగాణలో ఉన్న ఏ రాజకీయ పార్టీలు హామీ ఇవ్వని యెడల రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలో దాడీ, ఢాల్య లంబాడీల ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో 50 మందితో అసెంబ్లీ ఎన్నికల్లో సామూహికంగా నామినేషన్లు వేస్తామని హెచ్చరించారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో వి.ఎఫ్.ఓ.



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సామాజిక సేవక కార్యక్రమాల్లో వీఎఫ్ఓ ముందు ఉంటుందని వీఎఫ్ఓ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాకేష్ చేర్యాల అన్నారు. మంగళవారం హనుమాన్ టెక్డిలోని బీసీ సాధికారత భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలు హాజరైన సభ్యులందరికీ వివరించారు. రాబోయే రోజుల్లో వీఎఫ్ఓ మరిన్ని కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, తలసేమియా బాధితులకు బ్లడ్ డొనేషన్ క్యాంప్, ప్లాస్టిక్ రహితపై అవగాహన సదస్సు, 5కే రన్ లాంటి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎఫ్ ఓ ఫౌండేషన్ టీం సభ్యులు దుర్గ ప్రసాద్, బేగంపేట రాజు, రమేష్, అరుణ్ కుమార్, శ్రీకాంత్, శ్రీధర్, కిషోర్, డేవిడ్, కే,శ్రీకాంత్, మౌలానా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవ తెలంగాణ-అంబర్‌పేట:

కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం నల్లకుంట డివిజన్ చెందిన పలువురు బీజేపీ నాయకులు డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాదు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అన్ని వర్గాలకు, అన్ని కుల సంఘాలు, కుల వృత్తులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం, సర్వమత సమ్మేళనంతో ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త పాటుపడి ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తను పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు అనిల్, శంకర్, రమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులను ఆపి ప్రజల మాన ప్రాణ రక్షణకు చర్యలు తీసుకోవాలి

- ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గాజా పాలస్తీనాలో ఇజ్రాయిల్ ముప్పెట దాడులను వెంటనే ఆపి ప్రజల మాన ప్రాణ రక్షణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసీ 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఏఐటియుసీ రాష్ట్ర కార్యాలయం లో ఏఐటీ యుసీ జెండా ఎగరవేశారు. అనంతరం జరిగిన సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ ఇజ్రాయిల్ అమెరికా ప్రొద్భలం, సహకారంతో జరుపుతున్న దాడులతో గాజాలో ఎక్కడ చూసిన మృతదేహాలు సామూహిక ఖనన దృశ్యాలు హృదయ విధారకరంగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడ యుద్దా లు జరిగిన దేశాలు ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా, ఆస్తిపాస్తులు సర్వనాశనమై ఇరు దేశాలు అభివృద్ధికి ఆమడ దూరమవుతాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇరు వర్గాల ఎదురు కాల్పులతో సెంట్రల్ గాజా సరిహద్దులు, జబాలియా, ఆల్‌పార్కు, సలాజల్ డిన్, జువార్ ఆల్‌డిక్ ప్రాంతాలు దద్దరిల్లిపోతూ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని తలదాచుకుంటున్నారన్నారు. ఐక్య రాజ్యసమితిలో భారతదేశం ఓటు వేయకుండా ఉండే విధానాన్ని చూస్తుంటే అమెరికా సామ్రాజ్య వాదానికి భారతదేశం తొత్తుగా మారిందన్నారు. ప్రముఖ కవి, గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ కారల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని కార్మిక వర్గానికి నినదించిన కార్మికులు ఐక్యం అయ్యేలా లేరని, కాని పెట్టుబడిదారులు, దోపిడిదారులు, కార్పొరేట్లు ప్రజలను కార్మికులను దోచుకొని దాచుకోవడంలో ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ సదస్సులో ఏఐటియుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా స్వాగతం పలుకగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రేంపావని సదస్సులో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఏఐటియుసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.యస్. బోస్, రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తీర్మానంపై చర్చించారు. సదస్సు తీర్మానాన్ని ఆమోదించింది. వందన సమర్పణ కమతం యాదగిరి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఏసు రత్నం, రాష్ట్ర కార్యదర్శులు బి.వెంకటేశం, నండూరి కరుణ కుమారి, నాయకులు హసీనాబేగం, లక్ష్మిబా యి, బొడ్డుపల్లి కిషన్, పి.వెంకటయ్య, దానం శేఖర్, జ్యపాల్ రెడ్డి, వలీ ఉల్లా ఖాద్రి, ధరేంద్ర (ఏఐవైఎఫ్), ఆటో యూనియన్ నాయకులు బిక్షపతి యాదవ్, కొమరెల్లి బాబు, ఉమర్ ఖాన్, సింగరేణి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే బీజేపీ ఎజెండా

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవ తెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రిగా బీసీనే ఉంటారనే ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీనే అని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో జరిగిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థికం గా, సాంఘీకంగా వెనకబడిన బీసీలను ఆదుకునేం దుకు బీజేపీ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీనే ఉంటా రని ప్రకటించడంతో అన్ని డివిజన్ కేంద్రాలలో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి బీసీ నినాదంతోనే బీజేపీ ఎన్నికలకు వెళ్తుందనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి కోరారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బీఆర్‌యస్ పార్టీలు ఓబీసీలను కేవలం ఓటుబ్యాంక్ రాజకీ యాల కోసమే వినియోగించుకున్నాయని గౌతమ్‌రావు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మర్రిశశిధర్ రెడ్డి, కృష్ణయాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాములు, పాపా రావు, డా. పద్మ, బండ కార్తీక రెడ్డి, దీపక్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నందకిషోర్, సందీప్ సాయి, సాధన ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో వారెలా ఉన్నారు..

(మొదటి పేజీ తరువాయి)

వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రచారం చేయించుకుంటున్నారు.ప్రత్యర్థుల లోటుపాట్లను, వారి వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఎవరికివారు పై చేయికోసం ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు.

వేలాది మందికి ఉపాధి

అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. వందలాది మందితో గల్లీలు, రహదారులు, చౌరస్తాల్లో ర్యాలీలు తీస్తున్నారు. దాంతో వేలాది మందికి ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్న వారితోపాటు పోస్టర్లు, బ్యానర్లు, జెండాల తయారీ దారుల నుంచి క్యాటరింగ్ వారికి, భోజనాలు తయారీ చేసేవారు, వాహనాల డ్రైవర్లకు ఉపాధి లభిస్తోంది. ప్రచార రథాలతోపాటు ర్యాలీకి తీసుకెళ్లే వాహనాలకు సైతం డ్రైవర్లను అద్దెకు తీసుకుంటున్నారు. వీరు రెండు, మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో దాదాపు 20 నుంచి 40 వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇక ప్రధాన అభ్యర్థి ప్రచారంలో పాల్గొంటే మాత్రం 50కిపైగా వాహనాలను ఉపయోగిస్తున్నారు. నిరుద్యోగ యువకులు, కళాశాల విద్యార్థులతోపాటు కొన్ని ప్రాంతాల్లో కూలీలను సైతం ర్యాలీకి తీసుకెళ్తూ భోజన సదుపాయంతోపాటు రూ.500 నుంచి 800ల వరకు చెల్లిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com



అభివృద్ధి, సంక్షేమం అమలులో దేశానికే

తెలంగాణ రోల్ మోడల్

- మంత్రి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీకల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం బేగంపేట డివిజన్‌లోని ఎన్‌బీటీ నగర్, వడ్డెర బస్తీ, గౌతమ్ నగర్, ఓల్డ్ పాటిగడ్డ, నూర్ బాగ్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎన్‌బీటీ నగర్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసినివాళులు అర్పిం చారు. అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించి పావురాలను ఎగురవేశారు. ప్రచారంలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నుదుటన కుంకుమ తిలకం దిద్ది మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని, సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో



గడిచిన 10 సంవత్సరాలలో ఎవరు ఊహించని స్థాయిలో అనేక అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. పేద ప్రజలు అధికంగా నివసించే పాటి గడ్డలో స్థానిక ప్రజల సౌకర్యార్థం 6 కోట్ల రూపాయల వ్యయంతో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించామని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలు కోసం ఫంక్షన్‌హాల్‌ను పేదలకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ అద్దెకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థలను కూడా ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని చెప్పారు. అభివృద్ధి కోసం పాటుపడుతున్న వారికి అండగా నిలవాలని, ఎన్నికల సమయంలో మాయమాటలతో వచ్చే వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు.

పనిచేసేవారిని ఆదరించండి....తలసాని సాయి కిరణ్ యాదవ్

నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న వారిని ఆదరించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ కోరారు. మంగళవారం బేగంపేట డివిజన్‌లోని ఓల్డ్ పాటిగడ్డ, నూర్ బాగ్ లలో ఇంటింటికి తిరుగుతూ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారుగుర్తుపై ఓటేసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,జనరల్ సెక్రెటరీ ఆరీఫ్, నాయకులు నరేందర్, శ్రీహరి, శేఖర్, అఖిల్, అక్బర్, మోహిన్, రాజు, శ్రీను, ఖాలీద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా నడుస్తుందని సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ అన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గం బౌద్ధనాగర్ డివిజన్‌లో ఆదం సంతోష్ పాదయాత్ర చేపట్టారు. డివిజన్‌లోని అంబర్‌నగర్, లలితా నగర్, కౌసర్ మసీద్, వారసి గూడ, బౌద్ధనగర్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు.ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఆదం సంతోష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లుగా ప్రజా సమస్యలు పరిష్కించని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు ఓటు అడిగే హక్కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ మాజీ కార్పొరేటర్ అదం ఉమాదేవి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, జయరాజ్, చక్రి, హరి, బబ్లూ, షకీల్ ఖాన్, వహీద్, దన్



రాజ్, సందీప్ రాజ్ , అమరేందర్ గౌడ్, గంటా రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం


నవతెలంగాణ-ఓయూ



ఆంధ్ర మహిళా సభకాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్‌లో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఇందిరా ప్రసంగిస్తూ జాతీయ స్వేచ్ఛ కోసం కృషిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఆయన జయంతిని మనం జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అంతేకాకుండా ఎటువంటి భేదభావాలు లేకుండా అందరూ సమానం అన్న భావన తోటి కలిసిమెలిసి ఉం డాలి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన , బోధనేతర సిబ్బం ది, విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

నవతెలంగాణ-ఓయూ



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పట్టణ పరిధిలో ఘనంగా నిర్వ హి ంచారు. ఈ సంద ర్భంగా రామంత పూర్ హెూమియోపతి కాలేజ్ ఎదురుగా సర్దా ర్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేని చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, వేముల కొండ సోమశేఖర్ గౌడ్ ,సంజయ్ పటేల్ ,జిల్లెల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

- డాక్టర్ కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్



నెల రోజుల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని ఇంది రాగాంధీ వర్ధంతి సందర్భంగా మోండ మార్కెట్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి డాక్టర్ కోట నీలిమ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ తాను ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో కొనసాగుతున్నానని, ఒక మహిళగా సనత్ నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లి కార్జున్, శివకుమార్, ప్రకాష్, మహేష్ , హరీష్, జైకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎన్నికల్లో పోటీకి సిద్ధం



- అప్నీ ప్రజా హిత్ పార్టీ...

నవతెలంగాణ-బంజారాహిల్స్

రైతుల శ్రేయస్సు కోసం అప్ని ప్రజా హిత్ పార్టీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జి ప్రశాంత్ వాసుదేవ్ కాంబ్లే తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ మీడియా ఇన్‌చార్జి హరీష్ ఉరుకుడేతో కలిసి మాట్లాడారు. నాగపూర్ వేదికగా అప్ని ప్రజా హిత్ పార్టీని సచిన్ పాటిల్ ప్రారంభించారని, రానున్న తెలంగాణ ఎన్నికలలో ఇప్పటికే 70కి పైగా స్థానా లలో అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతుల హక్కులు, ఉపాధి, యువ తకు పరిశ్రమలో అవకాశాల కోసం, దేశంలో మంచి పరిస్థితులు నెలకొనేలా కృషి చేసేం దుకు అప్నీ ప్రజా హిత్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. నాణ్యమైన విద్యా విధానం ఉచితంగా ఉండేలా ప్రతిపాదన తీసుకువస్తామని, యువతకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నగర జనరల్ సెక్రెటరీ

నవతెలంగాణ-బేగంపేట్



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల చూపు బీఆర్ఎస్ వైపే ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద పద్మారావు నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ సెక్రెటరీ, హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రెటరీ అనుగు పుశ్వంత్ రెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నంత కాలం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని, మళ్ళీ ఇప్పుడు మరొక్క చాన్స్ అంటూ వస్తున్నా రని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసకారి కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీ లాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, జనరల్ సెక్రెటరీ మహేందర్, నాయకులు ఏసూరి మహేష్, మినుముల సురేష్ తదితరులు ఉన్నారు.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ స్వాగతిస్తున్నాం

- సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు స్వాగతి స్తున్నా మని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. జైలులో సరైన సౌకర్యాల లేని కారణంగానే బాబు అనారోగ్యం పాలయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత రాజకీయ కక్షతో పెట్టె కేసులు ఎప్పటికీ నిలబడవని స్పష్టం చేశారు. చివరికి న్యాయమే, ధర్మమే గెలుస్తుందని ఆ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం నవంబర్ 01 2023 www.navatelangana.com

అన్యాయాన్ని ప్రశ్నిస్తే చంపేస్తారా!

గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మల్కాజిగిరి నియోజకవర్గం బీజేపీ యువ మోర్చా, జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ అలియాస్ టీం సాయిని హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించిన వ్యక్తులను, వారి వెనుకున్న అసలు కుట్ర దారులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని తెలంగాణ గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా మైనంపల్లి హనుమంతరావు అనుచరులు చేస్తున్న దాడులు, భూకబ్జాల పై పోరాడుతున్న టీం సాయి మీద ఎమ్మెల్యే అనుచరులే హత్యకు కుట్ర చేస్తున్నట్టు ఆరోపించారు. హత్యాయత్నం లాంటి విపరీత చర్య లకు పాల్పడుతున్న మైనంపల్లి హనుమంతరావు, అతని అనుచరుల చర్యలను గంగపుత్రులు మూకుమ్మడిగా ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలను ఖండించాలని అన్ని పార్టీలలో ఉన్న పలువురు బీసీ నేతలకు,మేధావులకు,సంఘాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కైరంకొండ నర్సింగ్, మెట్టు ధన్ రాజ్, సురేష్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలకు అన్యాయం చేసిన రేవంత్‌రెడ్డి

గిరిజన సంఘాల జేఏసీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయింపు విధానంలో లంబాడీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని గిరిజన జేఏసీ సంఘాలు తెలిపాయి. ఈ మేరకు మంగళవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షులు అశోక్ రాథోడ్, ఆదివాసి రాష్ట్ర వైస్ చైర్మన్ భరత్ చౌహన్లు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో పోరాటంలో పాల్గొన్న వారికి తీరని అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. మొదటి నుంచి కాంగ్రెస్ వెంట ఉండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న గిరి పుత్రులకు కేవలం 9 స్థానాలు ప్రకటించగా లంబాడీలకు కేవలం మూడు సీట్లు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే గిరిజనులు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో సీట్లు కేటాయించకుండా కుట్రలు పన్నడం శోచనీ యమ న్నారు. కాంగ్రెస్ పార్టీ సరైన విధానాన్ని అవలంబించి లంబాడీలకు జరిగిన నష్టాన్ని సరి చేయాలని లేని యెడల రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరత్ నాయక్, చంద్రశేఖర్, నాగేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి

- జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటో టిప్పర్స్ రిక్షా కార్మికుల జేఏసీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమను ఆదుకోవాలని స్వచ్ఛ ఆటో టిప్పర్స్ అండ్ రిక్షా కార్మికుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో జేఏసీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ వీరేష్ మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే తమ జీవితాలు నానాటికి అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న తాము తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నామన్నారు. పూర్తిగా దుర్వాసనతో కూడిన చెత్తను సేకరిస్తున్న తాము సంపాదిస్తున్న దానిలో సగానికి పైగా ఆసుపత్రి ఖర్చులకే అవుతుందన్నారు. 2015 లో ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ ఆటోల నిర్వహణ, రిపేర్లు పెను భారంగా మారాయన్నారు. ముఖ్యంగా అపరిశుభ్ర నగరాన్ని శుభ్రం చేస్తున్న తమకు ఏ ప్రాంతంలో కూడా అద్దెకు ఇల్లు ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్స్ వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, మహిళా కార్మికులకు మరుగుదొడ్ల సైతం లేవని వాపోయారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సామాజికంగా తీవ్ర వివక్ష గురవుతున్న తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే పార్టీలకే మద్దతు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్, చైర్మెన్ వీరేష్ చైర్మెన్ సూరన్న, కన్వీనర్ రామాంజనేయులు, వైస్ చైర్మెన్లు రంగనాయకులు నరసింహ, కిష్టప్ప, నాగేష్, నాగేంద్ర, చంద్రయ్య, రాములు, రంగస్వామి, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, పబ్లిసిటీ సెక్రటరీ సునకన్నా కో-కన్వీనర్ రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ యూనివర్స్ సుల్తాన్ బిన్ అలీని సత్కారించిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో మహారాష్ట్రలోని ఔరంగబాద్‌లో జరిగిన మిస్టర్ యూనివర్స్ పోటీ-2023లో అంతర్జాతీయ ఫిటనెస్, బాడీ బిల్డింగ్ ఫెడరేషన్‌లో బంగారు పతకం సాధించిన హైదరాబాద్ మైనార్టీ యువకుడు సుల్తాన్ బిన్ అలీని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా అంతర్జాతీయ ఫిటనెస్, బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ మిస్టర్ యూనివర్స్ పురుషుల ఫిజిక్ విభాగం-2023లోనూ ఓవరాల్ ఛాంపియన్ విజేతగా నిలిచారు. అలాగే అంతర్జాతీయ ఫిటనెస్, బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ గోల్డ్ మెడల్ విజేత, బెంగళూరులో ఎన్‌బీఎఫ్ఎఫ్ మిస్టర్ ఇండియా 2023లో బంగారు పతకాన్ని గెలిచారు. ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన పురుషుల ఫిజిక్ మిస్టర్ వరల్డ్-2021లో సిల్వర్ మెడల్ గెలుచుకున్న ఏకైక తెలంగాణ ముద్దుబిడ్డ సుల్తాన్ బిన్ అలీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు, ప్రత్యేక గౌరవ అతిథులు టి.పర్వతాలు, సయ్యద్ అసద్‌ఉద్దీన్, సయ్యద్ జమాల్ జహంగీర్, తౌసిఫ్ ఖాన్, రామకృష్ణారెడ్డి, జిల్లా ఏపీఆర్వో ఎం.డి.వహీద్ పాల్గొన్నారు.

ఘనంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్
- 1024 మంది విద్యార్థులు పీహెచ్డీ పట్టాలు,
- 57 మందికి గోల్డ్ మెడల్స్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ, స్నాతకోత్సవం మంగళవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిధిలో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 58 మంది విద్యార్థులకు వర్సిటీ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఓయూ క్యాంపస్‌లోని ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రపంచంలోనే అత్యుత్తమ కంపెనీల్లో ఒకటైన అడోబ్, అధ్యక్షుడిగా, ముఖ్య కార్య నిర్వహణాధికారి స్థాయికి ఎదిగిన శంతను నారాయణ్‌కు ఓయూ గౌరవ డాక్టరేట్ గవర్నర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన 1024 మంది విద్యార్థులు ముఖ్య అతిథి శంతను నారాయణ్, ఓయూ వీసీ ప్రొ. రవిందర్ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. విద్యార్థుల ఉత్తేజం, కేరింతలతో ఠాగూర్ ఆడిటోరియం పరిసరాలు పండుగ వాతావరణం నెలకొంది. ఓయూ ఛాన్సలర్, గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ మాట్లాడుతూ ఓయూ స్నాతకోత్సవం ద్వారా అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ ను కలవటం సంతోషంగా ఉందని, వరుసగా మూడు సంవత్సరాలు స్నాతకోత్సవం నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి సందర్భంలోనైనా అత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రతి సందర్భంలోనూ ధైర్యంతో, సంతోషంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ మాట్లాడుతూ ఓయూతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని స్పష్టం చేశారు. ఇక్కడ చదువుకుని ప్రపంచ అగ్రగామి సంస్థకు నాయకత్వం వహించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఓయూ వీసీ ప్రొ రవిందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి. లక్ష్మీనా రాయణ, పాలకవర్గ సభ్యు లు, 12 ఫ్యాకల్టీల డీన్లు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొ.రాములు, అడిషినల్ కంట్రోలర్స్, అధ్యాపకులు, పాల్గొన్నారు.


యువతి అదృశ్యం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యువతి అదృశ్యమైన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం, ఎస్ఆర్ హిల్స్ నివసిస్తున్న ఇమ్మానియేల్ కుమార్తె విద్యార్థిని జాయిస్ మేరీ(16) ఇంటర్ చదువుతున్నది. ఈ నెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు కాలేజీకి అని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, మంగళవారం బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి కెమెరాలు పరిశీలించి త్వరలో ఆచూకీ తెలుసుకుంటామని ఆమె తండ్రికి తెలిపారు.

బస్టాండ్ లేక విద్యార్థులు, మహిళలకు ఇబ్బందులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బస్టాండ్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక డివిజన్ ప్రజలు తెలిపారు.యూసుఫ్ గూడ చెక్‌పోస్ట్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మహిళలు బస్సుల కోసం రోడ్డుపైనే వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోయారు. అనవసరమైన చోట ఏసీ బస్టాండ్లు నిర్మించిన తెలంగాణ ప్రభుత్వం, అవసరం ఉన్నచోట కనీస వసతి కల్పించి బస్టాండ్ ఏర్పాటు చేయలేకపోయారని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చారు. అసలే ఇరుకు రోడ్లు, అందులో ఆటోలు వాహనాలు విద్యార్థులు, పలువురు ప్రయాణికులకు తగిలి ప్రమా దాలకు గురవుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. యూసఫ్‌గూడా చెక్‌పోస్ట్‌లోని ప్రభుత్వ పాఠ శాల వద్ద రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం కళ్ళు తెరిచి పాఠశాలలు ఉన్న చోట బస్టాండ్ ఏర్పాటు చేయాలని, వెంటనే పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీ సమాజ్ స్టేట్ సెక్రటరీగా బట్టు విజయ రాజు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీ సమాజ్ స్టేట్ సెక్రటరీగా బట్టు విజయ రాజు నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ సమాజ్ వ్యవస్థాపక అధ్య క్షులు సంగెం సూర్యారావు విజయ రాజుకు మంగళవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్రం లోని బీసీలు అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని బట్టు విజయ రాజు తెలిపారు.

ఆధారాలు లేని నగదు

రూ.4 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

త్వరలో జరగబోయే ఎలక్షన్ల సందర్భంగా పోలీస్ అధికారులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతీనగర్ చౌరస్తాలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేకుండా వెళుతున్న సుజుకి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా అందులో సరైన అధారాలులేని రూ.4 లక్షలను ఏఎస్ఐ దీప్ కౌర్ కరుణాకర్‌గౌడ్, బ్లూ కోర్ట్స్ సిబ్బంది తో కలిపి పట్టుకున్నారు. అనంతరం నగదును స్వాధీనం చేసుకొని బోరబండ పోలీసులకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే గాంధీ గెలుపు ఖాయం

- పాపిరెడ్డినగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రానున్న ఎన్నికల్లో అరికెపూడి గాంధీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అదేశాలమేరకు మంగళవారం బస్తీలో పాదయాత్ర చేస్తూ బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే గాంధీ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. మరింత అభివద్ధి ఒక్క గాంధీతోనే సాధ్యమని మరోమారు కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గాంధీని గెలిపించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కృష్ణారావు గెలుపు కోసం కార్పొరేటర్లు ప్రచారం



నవతెలంగాణ - బాలానగర్

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఫతేనగర్ కార్పొరేటర్ ప్రచారం చేశారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మంగళవారం ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగించారు. ఇందులో భాగంగా శోభన కలని రోడ్ నెం. 1,2,,3,4,5, గౌతమ్ నగర్ లోని అక్షయ్ ఎంక్లేవ్ రోడ్డులో ప్రచారం కొనసాగింది. గడపగడపకు వెళ్తూ స్థానికులతో మాట్లాడారు. పలు ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పాటల ద్వారా ప్రచారం చేస్తు. డివిజన్ పరధిలో ఇంటింటికీ తిరుగుతూ డివిజన్ లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తూ, తిరిగి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు, అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించి పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. పార్టీ ఫతే నగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, తిరుపతి, జనరల్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, కరుణాకర్, శశి, పాండు, రామస్వామి, సముద్రాల శ్రీకాంత్, మొగుడంపల్లి కిరణ్, బస్వరాజు, రవి గౌడ్, ఎల్లయ్య, గోపాల్ నాయక్, ప్రసాద్ నాయుడు, సురేందర్, రాంబద్రి కిరణ్, భోగాధి శేఖర్ నాయుడు, బషీర్,రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని 7వ ఫేస్ లోని ప్రతీ ఇంటికి వెళ్లి కష్ణారావు గెలిపే లక్ష్యంగా జరిగిన అభివద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఈ పదేండ్ల కాలంలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపిహెచ్‌బీ డివిజన్ లో వేల కోట్ల రూపాయాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పార్కులు ఇండోర్ స్టేడియంలు.. మంచినీళ్లు, 24 గంటలు విద్యుత్ సహా శాంతిభద్రతల



విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రశాంతంగా జీవిస్తున్నామని ఇది గమనించి మళ్లీ అభివృద్ధికే పట్టం కట్టాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, కట్టా నరసింగరావు, రాజేష్, నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2న ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మల్కాజిగిరి

నవంబర్ 2న నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరు కానున్నారని బీఆర్ ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు 141 గౌతం నగర్ డివిజన్ లోని సాయినగర్ , లక్ష్మీ గార్డెన్ లో మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- కార్పొరేటర్ ముఖ్య అనుచరుడు ఆధ్వర్యంలో 3000 మంది కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొలన్. హన్మంత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహం చూపడమే చేరికలు పెరగడానికి కారణంగా తెలుస్తోంది. సుభాష్ నగర్ కార్పొరేటర్ ముఖ్య అనుచరుడు ఎన్.ఆర్.రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ నగర్, పాండు బస్తీ, 60 గజాలు, రాజీవ్ గృహకల్ప, సుందర్ నగర్, కృషి కాలనీ, సాయి బాబా నగర్ లలో వివిధ పార్టీల నుంచి దాదాపు 3000 మంది కార్యకర్తలతో ర్యాలీగా తరలి వచ్చి సూరారం రాంలీలా మైదాన్ నందు కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు కొలన్ హన్మంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తీర్మానం చేసారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటి రెడ్డి వున్నా రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, డీసీసీ ఉపాధక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధక్షురాలు ఆర్. లక్ష్మి, గుంజ శ్రీనివాస్, తానం శ్రీధర్ రెడ్డి, వీరేష్ గుప్త, సొమ్మనగారి శ్రీధర్ రెడ్డి, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, సంజీవ రెడ్డి, రాంచందర్, గురువా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు అధికారం తప్ప ప్రజా సంక్షేమం అక్కర్లేదు

- ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బీజేపీ ..కాంగ్రెస్ వాళ్లకు అధికారం తప్ప ప్రజా సంక్షేమం అక్కర్లేదని, అభివద్ధి గురించి మాట్లాడకుండా కేవలం మాధవరం కృష్ణారావుని ఒడించాలి అనే మాట్లాడు తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్‌లో జరిగిన బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఇక్కడి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారని , వారికిపాదభి వందనాలు తెలియజేశారు. గతంలో అల్లాపూర్ డివిజన్‌లోని సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ఏ విధంగా ఉంది... తెలంగాణ వచ్చిన తరువాత ఏ విధంగా మారిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతి కాలనీ, బస్తీలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరిచామన్నారు. సంక్షేమ పథకాలు కల్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్ ..సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలు అల్లాపూర్ డివిజన్‌లో అత్యధిక మందికి అందించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్య అరికట్టడానికి ఈ ప్రాంత వాసులకు కైత్లాపూర్ ఫ్లై ఓవర్ నిర్మించామని, వర్షం వస్తె అల్లాపూర్‌లో ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారని నేడు నాలాలు అభివృద్ధి చేసి ఆ సమస్యను అరికట్టామన్నారు. శివాజీ నగర్‌లో రోడ్డు సమస్య ఉందని ఒక మహిళ తెలపగా స్వయంగా తానే రంగంలోకి దిగి ఆ పనులు పూర్తి చేశామని అన్నారు. అన్ని ప్రాంతాలలో స్మశాన వాటిక లు అత్యాధునిక సదుపా యాలతో నిర్మించామని తెలిపారు. 18 వ సర్వే నంబర్ లాండ్ సమస్యలు పరిష్కారం చేసి ముస్లిం, హిందూ వారికి పాఠశాలలు నిర్మించబోతున్నామని, వివేక నంద నగర్ లో కమిటి హాల్ నిర్మించి ప్రజలకు అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కడతారని, తనని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేసిన అభివృద్ధినే మెరుగులు దిద్దిన అధికార పార్టీ

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థి బండి రమేష్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, సీబీసీఐడి కాలనీ, ఐఆర్ఎస్ఏ కాలనీ, ఐడీపీసీ కాలనీలో మంగళవారం పాదయాత్ర నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించారు. బండి రమేష్ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన అభివద్ధి కార్యక్రమాలు నేటికీ దర్శనమిస్తున్నాయి తప్ప బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివద్ధి కార్యక్రమాలు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ప్రతీ గ్రామానికి విద్యుత్ స్తంభాలు, విద్యుత్ సరఫరా అందించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ప్రతీ గ్రామానికి రోడ్లు, బస్సు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా ముందే ప్రతి గ్రామంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించిందని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఎన్నో పరిశ్రమలు స్థాపించి అండగా నిలిచిందని, గరీబ్ కొ హటాఓ అనే నినాదంతో బ్యాంకులను జాతీయం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలం అందిస్తామని హామీ ఇచ్చారు. యువ వికాసం అనే పథకం పేరిట విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపిస్తామని, చేయూత అనే పథకం కింద నాలుగు వేలు నెలవారి పెన్షన్లు, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ఇస్తామని హామీ ఇచ్చారు.



బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటాం

- గొట్టిముక్కల వెంగల్ రావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్నట్టుగా కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళ్ రావు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ 42సంవత్సరలుగా కాంగ్రెస్ పార్టీ లో పని చేశాననీ, పగలు రాత్రి తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు చేసి నియోజకవర్గంలో పార్టీని కాపాడుకున్నామన్నారు. అయితే పార్టీలో చేరి వారం రోజులు కూడా కాని వ్యక్తికి టికెట్ కేటాయించారని, అందుకే తాము కాంగ్రెస్ పార్టీని వదిలి బుధవారం సాయంత్రం 3 గంటలకు వేల మంది కార్యకర్తలతో కలిసి, కూకట్ పల్లి చిత్తరమ్మ గుడి దగ్గర నుంచి భారీ ర్యాలీ తో ప్రగతి భవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు చెంప దెబ్బ కొట్టె విధంగా, శేర్లింగంపల్లి నియోజకవర్గం నుంచి అరికేపూడి గాంధీ ని, కూకట్ పల్లి నుంచి మాధవరం కష్ణ రావును అత్యంత మెజారిటీ తో గేలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి,సంపత్ రెడ్డి, బండారి ప్రవీణ్ గౌడ్,రేష్మ,సంధ్య కల్పనా,అశోక్ చారి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



భారత దేశ ఉక్కు మనిషి, మాజీ హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీపీఐ పోటీ..!

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీపీఐ కార్యకర్తలు స్వతంత్రంగా పోటీ చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. సీపీఐ దాని అనుబంధ సంఘాలు ఏఐటీయూసీ యువజన సంఘాలు, మహిళా సంఘం బలంగా ఉన్నాయి కాబట్టి పోటీ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

దీపావళి కానుకగా చీరలు పంపిణీ



నవతెలంగాణ - కూకట్ పల్లి

వ్యాపారవేత్త, సంఘ సేవకులు అర్షనపల్లి చౌదరి దామోదర్ రావు ఏడీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాళ్లకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా అందించనున్నట్టుగా తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు దామోదర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఏర్రవడ్డి భాస్కర్ రెడ్డి, సీనియర్ లాయర్ నవనీత రావు,వివేకానంద నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ,కార్మికులు పాల్గొన్నారు.

మెరుగైన మౌలిక వసతులు కల్పించాం

- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బాలాజీనగర్ డివిజన్‌లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరిచామని కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ బాలాజీనగర్, కె.పి.హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 1లో డివిజన్ అధ్యక్షులు సీహెచ్ ప్రభాకర్ గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ ఇంటింటికి తిరిగి సీఎం కేసీఆర్ అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో మాధవరం కష్ణారావును అదరించి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఇన్‌చార్జి కంచంపల్లి నాగరాజు, గోనె శ్రీనివాస్, పవన్ కుమార్, పాతూరి గోపి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనిత శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ శెట్టి, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం లేక్ వ్యూ కాలనీ లో శేరిలింగం పల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుమారుడు ఆరెకపూడి పృథ్వీ గాంధీ, కుమార్తె ప్రణీత , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాంధీని ఆశీర్వదించి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వానరులకు ఆహారం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు



నవతెలంగాణ-మల్కాజిగిరి

సేవ్ మంకీస్ ఫీడ్ మంకీస్ అనే నినాదంతో మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యుల ద్వారా 65 నెలల నుంచి నర్సాపూర్ అడవిలో ఉన్న వానరులకు ప్రతినెలా ఒక రోజు ఆహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,గ్రూప్ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్,ఫణి కుమార్ల సహకారంతో మంగళవారం మల్కాజిగిరి నుంచి నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు అరటి పండ్లను ఆహ రంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ నర్సాపూర్ అడవుల్లో వానరులకు ఆహారం అందక పల్లెలు పట్టణాలు వైపు వచ్చి వాటి ప్రాణాలు కోల్పోతున్నాయని, అది నివారించడానికి 65 నెలల నుండి ఒక యజ్ఞంలా గ్రూప్ సభ్యుల సహకారంతో ప్రతీ నెలకు ఒక రోజు నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు ఆహారం అందిస్తున్నామని అన్నారు. పట్టణాల్లో ఉన్న యువత,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వీకెండ్ టు నర్సాపూర్ ఫారెస్ట్ అని నెలకు ఒక రోజు అడవిలో ఉన్న వానరులకు ఆహారం అందిస్తే మూగజీవాలకు మేలు జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,మండే సురేష్,పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్నాం.. ఆశీర్వదించండి..

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ లు అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణంలోని విన్ ప్యాలెస్ లో "గాజులరామారం డివిజన్ ప్రజా ఆశీర్వాద సభ" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు స్థానిక కార్పొరేటర్ ,గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తం గా సుమారు రూ.6వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలన పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని రాబోయే రోజుల్లో తప్పకుండా బీఆర్ఎస్ పార్టీని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రభంజనం సృష్టించి చరిత్రలో నిలువనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కేపీ. వివేకానంద్ బంపర్ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో ప్రగతి యాత్రలో భాగంగా కాలనీలు, బస్తీల్లో తిరుగుతున్న సందర్భంలో ప్రజల నుంచి వచ్చే స్పందన చూస్తుంటే గతంలో గెలిచిన మెజార్టీ కంటే ఎక్కువ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా ఎంతోమంది ఆప్యాయంగా పలకరిస్తూ దీవిస్తున్నారని వారి ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే వివేకానంద్ స్పష్టం చేశారు. అనంతరం డివిజన్ పరిధి ఉమాదేవి నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షెరివిరాల కృష్ణమూర్తి గుప్తా, పొడి చేటి రాములు గౌడ్, బీఎం ఎస్ ట్రేడ్ యూనియన్ నాయకుడు డి. చందర్ యాదవ్ వారి బందం పార్టీలో చేరగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దొండేటి విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, మీర్జా రషీద్ బేగ్, ఎస్.కమలాకర్, కూరపాటి కరుణాకర్ రాజు, పి సమ్మయ్య యాదవ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : 130 – సుభాష్ నగర్ డివిజన్ జగన్నాథ స్వామి దేవాలయంలో జగన్నాథ్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాలక్ష్మి పూజ 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ బొప్పరంగారావు, ఎమ్.ఎస్. వాసు, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, నరేష్, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, దుర్గారా వు, పద్మజ, ఆలయ నిర్వాహకులు అనంత్ కుమార్ పాండా, శివకుమార్ శెట్టి, హేమంత్ సాహూ, ప్రశాంత్ పాండా పాల్గొన్నారు.

హామీలతో ప్రజలను మోసం చేస్తున్న పాలకులు



- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కే.యేసురత్నం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మోసం చేస్తూ నేటి పాలకులు మభ్యపెడుతున్నారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కే.యేసురత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 3న దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత సమ్మిట్ ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ డీహెచ్‌పీఎస్ అధ్యక్షులు కత్తుల దుర్గయ్య, కార్యదర్శి కొమ్ము వెంకటేష్ ,ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరూ ఏకమై బహుజన రాజ్యాన్ని సాధించాలన్నారు. ప్రజా అవసరాలను వదిలిపెట్టి నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అన్యాయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, అందించి నిరుద్యోగులకు ఉద్యోగాలు, కల్పిస్తే చాలు కానీ ఈ మూడు పక్కన పెట్టి ఓట్ల కోసం ఉచిత పథకాలు పెట్టి రాష్ట్రాన్ని దేశాన్ని అప్పులపాలు చేస్తున్నారని అన్నారు. ఈ పథకాలు ఎవరి కోసం ఎందుకోసం ఇస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని హితువు పలికారు. ప్రజలను మోసం చేసే ఏ ప్రభుత్వాలు, నాయకులు మనుగడ సాగించ లేవన్నారు. ప్రజాస్వామ్యం మనకు అందించిన విలువైన ఓటు హక్కుతో వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు వి. హరినాథ్ రావు, చంద్రశేఖర్, ఆశప్ప వెంకటేష్ ఎండీ. ఇమామ్, శరణప్ప, కేశవులు, మహదేవ్ కృష్ణ, శివ, శంకర్, రాములు, సామేలు, రవి, తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - కూకట్ పల్లి

మూసాపేట్ డివిజన్, జనతా నగర్‌లో నివాసం ఉండే ఒరిస్సా జిల్లాకు చెందిన కె.శ్రీనివాస్ మృతి చెందడంతో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపాల్, ఇనుగంటి రాజు, రాము, పద్మ, శ్యామల ,లలిత పాల్గొన్నారు.



130- సుభాష్ నగర్ డివిజన్ వెంకటాద్రి నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య నాయకుల చేరికతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవడంతో పాటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో మరోమారు గెలుస్తుందన్నారు. మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -కుత్బులాపూర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com



మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డిని మంగళవారం ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మద్దతుతో పాటు అభినందనలు తెలియజేశారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

సర్దార్ వల్లభాయ్‌పటేల్ కృషి మరువలేనిది

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ
- కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్





నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశసమగ్రత, ఐకమత్యం, భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశ భద్రతకు కృషి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని మంగళవారం జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకిత భావంతో కృషి చేస్తామని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయ శక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాంమోహన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురి చేసిన నేతలపై చర్యలు తీసుకోండి

- మేడిపల్లి పీఎస్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బోడుప్పల్

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతున్న బీఆర్ఎస్ పార్టీ నేతలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కోరారు. రెండు రోజుల క్రితం పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లో కార్పొరేటర్ మద్ది యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు జనసమూహంతో సమావేశం ఏర్పాటు చేసి మందు పార్టీ ఏర్పాటు చేశారని ఈ సమావేశానికి పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డిలు కూడా హాజరయ్యారని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారనే విషయం సామజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టిందని దీనిపై ఎన్నికల విధులలో ఉన్న అధికారులు కూడా ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కంటితుడుపు చర్యగా ఒకరిద్దరిపై కేసులు నమోదు చేశారని అసలు బాధ్యులైన వారిపై కేసు ఎందుకు నమోదు చెయ్యలేదని ప్రశ్నించారు. ఈ సంఘటనను ఇలాగే వదిలేస్తే ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీ ప్రలోభాలు ఇంకా ఎక్కువ అవుతాయని వాపోయారు. ఎన్నికల నియమావళి బీఆర్ఎస్ నేతలకు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగంగా ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుంటే ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల నిర్వహణ ఏలా సాధ్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికైె బీఆ ర్ఎస్ పార్టీ నేతల అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడిపల్లి పోలీసులకు వినతిపత్రం అందించా రు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఐలేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మజార్, ఉదయ్ రాజు గౌడ్ పాల్గొన్నారు.

చర్మ, కేశ సౌందర్యానికి ప్రత్యేక ఉత్పత్తుల ఆవిష్కరణ



పెప్ ఫ్యాక్టర్‌ను ఆవిష్కరించిన అకాన్ బయో, ఎఫ్‌డీఏ మ్యాప్
సెంచురీ ఆస్పత్రిలో హాజరైన పలువురు డెర్మటాలజిస్టులు, కాస్మెటాలజిస్టులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చర్మ, కేశ సౌందర్యానికి ప్రత్యేకంగా రూపొందించిన పెప్‌ఫ్యాక్టర్ ఉత్పత్తులను అకాన్ బయో, ఎఫ్‌డీఏ మ్యాప్ సంస్థలు హైదరాబాద్ వాసులకు పరిచయం చేశాయి. బంజారాహిల్స్‌లోని సెంచురీ ఆస్పత్రి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమానికి నగరంలోని పలువురు డెర్మటాలజిస్టులు, కాస్మెటాలజిస్టులు హాజరయ్యారు. ఇప్పటికే అమెరికా, యూరోపియన్ దేశాలు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, మధ్య ప్రాచ్యం, ఇతర దేశాల్లో విస్తృతంగా వాడుకలో ఉండి, వేలాదిమందికి చికిత్సల్లో ఉపయోగపడిన ఈ ఉత్పత్తులను హైదరాబాద్ వాసులకు పరిచయం చేసేందుకు తీసుకొచ్చినట్టు పెప్ ఫ్యాక్టర్ యూఎస్ సీఈఓ ముకేష్ కుమార్, అమెరికాకు చెందిన సంస్థ ఎగ్జిక్యూటివ్ మార్క్ ఎర్లిచ్ తెలిపారు. ఇప్పుడు నగరంలోని అన్ని ప్రధాన కాస్మెటాలజీ కేంద్రాలతో పాటు దేశవ్యాప్తంగా కూడా ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. దాదాపు దశాబ్దానికి పైగా అమెరికా, ఆస్ట్రేలియాల్లో విస్తృతంగా పరిశోధన చేసిన తర్వాత పేటెంటు హక్కులతో రూపొందించిన ఉత్పత్తే పెప్ ఫ్యాక్టర్. దీన్ని అమెరికాలో సీజీఎంపీ కింద అకన్ బయో ఉత్పత్తి చేస్తుండగా, అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏమ్యాప్ సంస్థ భారతదేశంలో ఏబీఐ ప్రయివేటు లిమిటెడ్ అనే డిస్ట్రిబ్యూటర్ల ద్వారా మార్కెటింగ్ చేస్తోంది.

కాంగ్రెస్‌తోనే అవినీతి రహిత పాలన



- ఇంటింటి ప్రచారంలో మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

అవినీతి రహిత పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం శామీర్‌పేట, బాబాగూడ, పొన్నాల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకం అయ్యారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలలో సానుకూలంగా స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాష్కీ శంకర్‌గౌడ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముజీబ్, సీనియర్ నేతలు మహేందర్ యాదవ్, మేకల ఆంజనేయులు, గడ్డం రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం

కాంగ్రెస్ గెలిస్తేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అవినీతి, నిరంకుశ పాలనకి చరమగీతం పడాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తే విజయం సాధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నిప్పుకణంలా పుంజుకుంటోంది



- మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్
- దమ్మాయిగూడలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కీసర

కట్లు చీల్చే సూర్యకిరణం లా వెలుగుతూ.. భగభగ మండే నిప్పుకణం లా కాంగ్రెస్ పుంజుకుటుందని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని దమ్మాయిగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, నక్కా ప్రభాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ర్యాలీలో పాల్గొన్న మేడ్చల్ ప్రజానీకానికి చూశాక మార్పు కోసం ఎంత పరితపిస్తున్నారో అర్థం అయిందన్నారు. ప్రజల మొహంలో ఉత్సాహం చూస్తుంటే మేడ్చల్ నియోజకవర్గం లోనే కాదు యావత్ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని అర్థమైందన్నారు. తన గెలుపు ప్రతి కార్యకర్త గెలుపు అన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ మహిళా, ఎస్సీసెల్, బీసీసెల్, మైనారిటీసెల్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

చంద్రబాబుకు బెయిల్..టీడీపీ శ్రేణుల సంబురాలు



నవతెలంగాణ-ఘట్కేసర్

టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు అయిన సందర్భంగా టీటీడీపీ నాయకులు ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ ఇన్‌చార్జి సుంకరి వెంకటేష్, ఘట్కేసర్ టీటీడీపీ మండల అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, పోచారం మున్సిపల్ నాయకులు సామల జగన్‌మోహన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ నాయకులు టి. మహేష్, పాటి సురేందర్ రెడ్డి, నారపల్లి వేణుగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి విధానాలతో
పేద విద్యార్థులు చదువుకు దూరం



- ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ నియోజకవర్గంలోని విద్యార్థులను మంత్రి మల్లారెడ్డి ఏ మాత్రం పట్టించుకోలేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆరోపించారు. పేరుకే విద్యాసంస్థల అధిపతి కానీ.. నియోజకవర్గంలో విద్యారంగం అభివృద్ధి శూన్యమన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన స్వార్థ ప్రయోజనాలకే అధికారాన్ని ఉపయోగించడాని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందారన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడని మండిపడ్డారు. తన కళాశాలలను ప్రయివేట్ యూనివర్సిటీగా చేసుకోవడంపై ఉన్న ప్రేమ పేద విద్యార్థులపై లేదన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయగలరా?

నియోజకవర్గంలో తొమ్మిదిన్నర ఏండ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారు.. ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు? ఎన్ని కొత్త ప్రభుత్వ విద్యా సంస్థలు తెచ్చారు? అని ప్రశ్నించారు. వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో హామీనిచ్చిన డిగ్రీ కళాశాల ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఘట్కేసర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలంటే కనీస స్పందన లేదన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, 100 పడకల ఆసుపత్రి, గ్రంథాలయం కోసం స్థలం ఏర్పాటుకు ఇచ్చిన వినతులను పెడచెవిన పెట్టారని అన్నారు. మల్లారెడ్డి తన విద్యాసంస్థల్లో ఎంత మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నారో చెప్పాలన్నారు. అధికారం అండతో ప్రయివేట్ యూనివర్సిటీలతో ఫీజులు, డొనేషన్ల పేరుతో లక్షలు దోచుకుంటున్నారని విమర్శించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



- మంత్రి మల్లారెడ్డికి భారీ షాక్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో 3వ వార్డ్ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ నసీన సుల్తానా, 10వవార్డ్ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, 11వ వార్ట్ కౌన్సిలర్ కడుపోల మల్లేష్, 15వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ యాదవ్,18వ వార్డు కౌన్సిలర్ కూతాడి రవీందర్ ఉన్నారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, జనార్దన్‌రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాల యాదవ్, భాను ప్రకాష్, మచ్చేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, తదితరులున్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలోని నడిమిగడ్డలో ఆంజనేయస్వామి స్వామి విగ్రహన్ని మంగళవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, లింగం, వెంకటేష్, కుమార్, సత్తి రెడ్డి, బాలేష్ పాల్గొన్నారు.



బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపిన నాయీ బ్రాహ్మణులు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లోని రామంతాపూర్ డివిజన్ సాయి కృష్ణ కాలనీలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ అంజయ్య, నాగేష్, బాబుయాదవ్, ముస్తాక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి లింగం, కోశాధికారి రమేష్, నరేష్, మధు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయీ బ్రాహ్మణులకు ఉచితంగా కరెంటు ఇస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు చేపడతారని పేర్కొన్నారు.



మేడ్చల్ ఆర్టీసీ డిపో కండక్టర్లు, డ్రైవర్లకు ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్లు, డ్రైవర్లకు ప్రగతి చక్రం పురస్కారాలు అందజేసినట్టుగా నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2023నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు డిపో మేనేజర్ ఎ.సుధాకర్ శాలువా కప్పి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు జగదీష్, సూపరింటెండెంట్ టి.సత్య నారాయణ పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి దళిత సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన దళిత సంఘాలు బీఆర్ఎస్ పార్టీకి, ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి, టీఎమ్మార్పీఎస్ నాయకులు ఇటిక రాజు, ప్రజా సైన్యం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు విద్య, ఆరోగ్య, ఉద్యోగ, దళిత బంధు వంటి పథకాలను అమలు చేసి దళితుల అభివృద్ధికి పాటుపడిందన్నారు. ఇతర కులాలకు కూడా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదుకుందని తెలిపారు. రాష్ట్రంలో యావత్ దళితులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున దళితుల కోరుకున్న విధంగా 125 ఫీట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం దళిత జాతి గర్వపడుతుందని తెలిపారు. ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారని, వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆరోగ్యం, టీఎంహెచ్‌డీ వ్యవస్థాపక అధ్యక్షులు కనుకరాజు, రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, మధు, జిల్లా అధ్యక్షురాలు అనిత, టీఎమ్మార్పీఎస్ సభ్యులు రామయ్య, మంగ ఉన్నారు.

కాంగ్రెస్‌కు మహేష్ కుమార్ రాజీనామా



నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ పార్టీకి మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సీసెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్టుగా వెల్లడించారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



నవతెలంగాణ-మేడ్చల్

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని మేడ్చల్ పట్టణంలోని అత్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలంతా కులమత భేదాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని రాష్ట్రీయ ఏకతా ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రాంతాన్ని దేశంలో విలీనం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడప నవీన్, పద్మలత, వసీం, మహేష్, ఉమా భారతి, స్వరూపాదేవి, రేణుక, స్వరూపారాణి, శ్రీదేవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



నవతెలంగాణ-మేడ్చల్

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు అర్చన కాలనీలోని వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో అర్చన కాలనీ సేవాసమితి అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మురళీగౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, నాయకులు వేముల సత్యనారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వంశీ, ప్రేమ్ దాస్, హరిబాబురెడ్డి, అర్జున్, రాజు, కాలనీవాసులు బుచ్చి రాములు, సుధాకర్ చారి, హనుమంతారెడ్డి, మోహన్‌గౌడ్, మన్మధరావు, కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT : HYDERABAD
E.P.NO. 565 OF 2019
IN
ABR NO 133 OF 2018

Between:
M/s.Aasritha Chit Fund (P) Limited ....Plaintiff/DHR
And
Abdul Ghouse Jaleel and Others ..Defendants/JDRs

JD.No.1: Abdul Ghouse Jateel S/o. Abdulla Bin Mohammad Occ: Business, H.No.17-8-419/2A, Yakutpura, Hyderabad.

TO WHOM SOEVER IT MAY CONCERN

In the above mentioned EP the below mentioned property is brought for sale to realize the decree/award debt Rs. 23,06,622/- Auction Is going to be held on 23-11-2023 at court premises at 10.30 A.M. Therefore whoever Is interested in purchasing the property can attend and participate in bid which opened to one and all. For report posted to 21-07-2023.

SCHEDULE OF PROPERTY BELONGING TO)DR.NO.1 ABDUL GHOUS JALEE L Registered mortgage vide regd Documnetv No. 1821//2017 dated 01.04-2017

All that Western Portion of Property bearing Municipal No.17-8-419/3/E, (Consisting of Ground Floor, First Floor and Second Floor), admeasuring 116.67 Square Yards or equivalent to 97.75 Square Meters, situated at Bagh-e-laban Ara. Outside Yakutpura, Hyderabad, Telengana State.

BOUNDARIES OF THE PROPERTY

North : Road 30' wide, South: House No. 17-8-419/9, East : Portion of House No. 17-8.419/3/E, West : H.No. 17-8-419/4/E.

(BY ORDER OF THE COURT)

K.JAYAPAL
Advocate
H.No.5-78/59/A/1, Sri Venkateshwara Colony, Gourelli Road, Kuntlur, Range Reddy Dist-501505 Cell No. 8520836275
Counsel for Decree Holder

PUBLIC NOTICE

The Public in General is hereby informed that our clients **SRINIVAS RAO VALLEPU S/o. V. NARSIMHA RAO, and SMT. LAXMI VALLEPU W/o. SRINIVAS RAO VALLEPU,** both are R/o H.No.6-35/1, New Ayodhya Nagar, Balapur X Road, Meerpet, Ranga Reddy District, Telangana State, have entered into Agreement of Sale with **CENTRE OF INDIAN TRADE UNIONS, Andhra Pradesh Committee(PAN No.AACAC8489J)**, Represented by its **President Sri Allamaraju Venkata Nageshwar Rao S/o late Venkateshwarlu**, R/o H.No.42-4-152, Addanki Sriramamurthy Street, Near Venkateshwara Temple, Ramakrishnapuram, Gandhinagaram, Vijayawada(uraban), Krishna, Andhra Pradesh, and **Telangana state Committee(PAN NoAAFAC4207P)** Represented by its General Secretary **SRI PALADUGU BHASKAR S/o. CHINNA VENKAIAH,** R/o 11.No.3-43/1, Indira Nagar, Carla, Khammam, Telangana state, to purchase its open Plots No.18, 19 and 50 total admeasuring 1044.43 Sq.yards or equivalent to 873.15 Sq.mtrs, in Sy.No.s 793, 794, 795, 796, 803, 804, 805 and 807, situated at Nadergul village and Gramapanchayath, Hayathnagar Taluk(now comes under Balapur Mandal), Ranga Reddy District, and paid substantial amount towards advance and part of sale consideration.

If any person or persons or Financial Institutions are having any claim or right or lien whatsoever over the above mentioned property they may contact the undersigned with relevant documents insupport of their claim within one week from the date of publication of this notice, failing which our clients shall proceed with the sale Transaction and any objection thereafter shall be deemed to have been waived.

M/s K. Venkat Ram Reddy
B. Narender Reddy, Advocates,
H.No.86-SRT, Municipal Colony
Malakpet, Hyderabad-36
Ph: 040-24558838, 9848227771

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT SECUNDERABAD
O.S. NO. 931 OF 2023

BETWEEN:
1) M.B.Prema 2) M.B.Swathi
3) M.B.Narayanan Srivatsan .....Plaintiffs
AND
Mandal Revenue Officer, Secunderabad Division, Secunderabad. ...Defendants

All Concerned
To, All Concerned

Please take notice that the above plaintiffs have filed the above suit O.S. NO. 931 OF 2023 for declaration of legal heirs. The above case is posted on **28.11.2023** for appearance and if any person who are having objection may appear at 10.30A.M.before this Hon'ble Court personally or through your counsel in case if you fail to appear the matter will be decided in your absence.

(BEFORE OF THE HON'BLE COURT)

M.Pushpa Latha, Advocate,
H.No.6-5-534, New Bhoiguda, Secunderabad

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUKATPALLY.
O.S.No.1343 OF 2017

BETWEEN:
Sri D.S.L.Narayan Rao, S/o.D.Surya Prakash Rao, Aged 46 years, Occ:Business, R/o. Cedar Block, Indu Fortune Field Gardenia Apartments, Hafeezpet Road, KPHB.Colony, Kukatpally, Hyderabad. .....Plaintiff
AND
A.Sai Krishna, S/o.A.Prasad Rao, Aged 50 years, Occ:Business, R/o.Flat No.504, E-Block, Fresh Living Apartments, Image Hospital Road, Near Reliance Fresh Super Market, Vittal Rao Nagar, Madhapur, Hyderabad. .....Defendant

To,
A.Sai Krishna, S/o.A.Prasad Rao, Aged 50 years, Occ:Business, R/o.Flat No.504, E-Block, Fresh Living Apartments, Image Hospital Road, Near Reliance Fresh Super Market, Vittal Rao Nagar, Madhapur, Hyderabad.

Sir/s,
Take notice that my client Sri D.S.L.Narayan Rao, S/o.D.Surya Prakash Rao filed the above suit seeking recovery of Rs.19,96,828.10 along with future interest and costs. The notices in the above-mentioned I.A. to restore the suit could not be served against you and thus permitted the Plaintiff to serve notice by way of publication as substituted service and the matter is posted on **08.11.2023** for your Appearance either in person or through your counsel at 10:30 A.M. If you fail to attend the court on the given date, the matter will be heard on merits and decided based on the material available on record.

(BY ORDER OF THE COURT)

ERANKI PHANI KUMAR,
ADVOCATE
#101, Ground Floor,
XENO SUMMIT APARTMENTS
JAIHIND ENCLAVE ROAD,
MADHAPUR, HYDERABAD-081

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
O.S.NO.1042 OF 2022

Between:
Stare Bank of India, Ramakrishnapuram Branch Ranga Reddy .....Plaintiff
AND
Karavendla Vijaya Kumar .....Defendent

To,
Karavendla Vijaya Kumar S/o.Bhaskara Rao, Plot No.68/1, Sharadanagar, Vanasthalipuram, Beside Hanuman Tempel, Hyd-70

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10:30.A.M. on **17-11-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court

SMT.RAPAKA ARUNA
ADVOCATE
11-78, Flat, No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-500060, Cell:9030617991

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DIST
AT : CHEVELLA
EP.NO. 4 OF 2023
In
OS.NO. 59 OF 2011

Between:-
Dr. Amena Akhtari ---PETITIONER/ DECREE HOLDER
Vs
Mohd. Hamed Rizwan and another ---RESPONDENTS/ JUDGEMENT DEBTORS

To,
1. (R-1) - Mohd. Hamed Rizwan, S/o Mohd. Osman Yousuf, R/o H.No.20-4-129/52, Shah Ali Banda, Haveli Manjli Begum, Hyderbad
2. (R-2) - Kovuru Narayana S/o K. Mallaiah, R/o Plot No.51, Santhosh nagar Colony, Kurnool, AP.

Sir,
Please take Notices that the above-named Petitioner/Decree Holder instituted the above EP against you for deliver vacant possession of the Petition schedule property i.e., open plot of land to an extent of 558 sq.yards comprising of Plot No.18 adm. 300 sq.yards and Plot No.19 adm. 258 sq.yards in forming part of Sy.No.503/A/3 and Sy.No. 503/EE/3 situated at Kanakamamidi village, Moinabad Mandal, R.R. District. The above case is posted on 8-11-2023 for your appearance.

Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on **8-11-2023.** Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)

K. Sanjeeva Reddy
Advocate.
COUNSEL FOR PETITIONER
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist.
Ph: 98495 23948

REVOCATION OF GENERAL POWER OF ATTORNEY
PUBLIC NOTICE

The general public are hereby informed that my client **SRI. GANGYADA ANIL KUMAR, S/O. G. SEETHA RAMULU,** Aged about 39 years Occ: Pvt. Employee, R/o. H.No. 5-53, Rajya Laxmi Nagar, Phase-I, Brundavan Colony, Nadergul Village, Balapur Mandal, Ranga Reddy District, Pin Code 501510. Telangana State have entered into an **REGISTERED GPA VIDE DOCT. No.11245/2022 dated 07.09.2022 registered at the office of SRO CHAMPAPET** pertaining to the property i.e., all that the Residential Open Plot No. 1, in Sy. No. 90/Part and 90/4/AA, admeasuring 186 Sq. yards or 155.51 Sq. Mtrs, (Out of Ac. 2-07 gts), Situated at Gurramguda, H/o. Nadergul Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, Under Badangpet Municipal Corporation and bounded by: NORTH: Plot No.2, SOUTH: Neighbours Land, EAST: 25' Wide Road, WEST: Neighbours Land, which was purchased from G. Ailamma, W/o. G. Pentaiah and another Rep. by AGPA Holder: M/s. Rohit Infra Rep. by Managing Director: S. Mohan Reddy, S/o. S. Ram Reddy, through a registered Sale Deed doct. No. 28779/2016 of Book I dated 03.11.2016 registered at the office of SRO L.B. Nagar, and my client has appointed the General Power of Attorney i.e., **SRI. CHEERALA RAMBHUPAL CHOWDARY, S/O. CHEERALA VENKATARAMUDU,** Aged about 35 years, Occ: Private Employee, R/o. H.No. 3-74, Maddikera, Bommanapalli, Hampa, Kurnool District. Pin Code 518385. A.P. **And also** H.No. 42-224/1/1, Anjaiah Nagar, Jagadgirigutta, Quthbullapur Mandal, Medchal Malkajgiri District. Telangana State, my client is proceed to **CANCEL THE POWERS GIVEN UNDER THE CAPACITY OF REGISTERED GPA VIDE DOCT. No.11245/2022 dated 07.09.2022 registered at the office of SRO CHAMPAPET** and from today onwards not to deal with the **SRI. CHEERALA RAMBHUPAL CHOWDARY, S/O. CHEERALA VENKATARAMUDU pertaining to the above said property and if any person/s still indulges in the transaction it is their own risk and my client is not liable for the same.**

KONDA KRISHNA
K.V. RAMANA MURTHY
ADVOCATES
Off: 7-1-399/A, Sri Bhavani House, 2nd Floor, Flat No.B-4, Bes:S.R.Nagar, Police Station, S.R.Nagar, Hyderabad-038, **Cell: 92461 55680**

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT KUKATPALLY
O.S.No. 173 of 2023

BETWEEN:-
Smt. Kammari Padma Rani & 4 Others .....Plaintiffs
AND
The Tahsildar & Others .....Defendants

NOTICE

All Concerned (Defendant No.2)

Please take notice that the above named Plaintiffs have filed the above Suit for Declaration of Legal Heirs of the deceased late Kammari Rama Lingam. The above matter is posted to **20-11-2023** for objections if any. Any person/s having any objection in issuance of legal heirs' certificate in favour of the Plaintiffs are hereby directed to appear before the Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through an Advocate. Failing which, the matter will be decided ex-parte.

(BY COURT ORDER)

Sd/-
C.S.N. RAJU
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFFS
103, NIRVANA APARTMENTS,
PAVANI ESTATES COMPLEX,
KHAIRATABAD, HYDERABAD-4.
PHONE: 040 - 23313927.

మహారాజ శ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు,చెవేళ్ళ
ఓ.ఎస్.నెం.303/2023

శ్రీ క్యాసాని నర్సిములు మరియు ఇతరులు .... వాదులు
మరియు
అయ్యాడపు అనిల్ రెడ్డి మరియు ఇతరులు .....ప్రతివాదులు

To
1.అయ్యాడపు అనిల్ రెడ్డి తండ్రి కీ॥శే॥ అయ్యాడపు బుచ్చిరెడ్డి,వయస్సు:40సం॥లు,వృత్తి:వ్యాపారము,
2.శ్రీమతి అయ్యాడపు ఉమాదేవి భర్త కీ॥శే॥అయ్యాడపు బుచ్చిరెడ్డి,వయస్సు:62సం॥లు,
ఇద్దరి నివాసము ప్లాటు.నెం.950,అయప్ప సోసైటీ,మదాపూర్,హైదరాబాద్
.....ప్రతివాదులు 1 & 2

పై తెలిపిన దావా ఓ.ఎస్.నెం.303/2023 పై తెల్పిన వాదులు,ప్రతివాదులైన మీపై గౌరవ జూనియర్ సీవిల్ జడ్జి,చెవేళ్ళ గారి కోర్టులో దావా వేసినారు.పై తెలిపిన దావాలో గౌరవ కోర్టు వారు పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు జారీ కొరకు ఉత్వర్వులు జారీ చేసినారు.అట్టి దావా తేది;15-11-2023నాడు ఉన్నది.పై తెలిపిన కేసుకు సంబంధించిన ప్రతివాదులైన మీరు తేది;15-11-2023నాడు వారు వ్యక్తిగతంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పై తెల్పిన తేది నాడు ఉదయం 10.30గం॥లకు గౌ॥జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు చెవేళ్ళ యందు హాజరు కావాల్సి ఉన్నది.లేనిచో కోర్టు వారు తుది ఉత్తర్వులు జారీ చేయబడును.గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు చెవేళ్ళ గారి ఉత్వర్వుల మేరకు పత్రికా ప్రకటన జారీ చేయనైనది.

ఇట్లు
తమరి విశ్వాసపత్రులు

G.VIKRAM DEV,B.L
ADVOCATE
H.No.1-3-75/40/G/1,Near Rly.Stn
Rajendranagar,
Mahabubnagar-50900
Mob;8374169905

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT : L.B.NAGAR
O.S.NO.136 OF 2020

Between:
Stare Bank of India, RACPC-LB Nagar, Ranga Reddy .....Plaintiff
AND
Mr.Abhiram Dolly .....Defendent

To,
Mr.Abhiram Dolly, S/o.D.Rajaiah, #12-11-410/A, Old Padma Gas Line, Warasiguda,Secunderbad-03

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10:30.A.M. on 16-11-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court

SMT.RAPAKA ARUNA
ADVOCATE
11-78, Flat, No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad - 500 060,

IN THE COURT OF THE HONURABLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1243 OF 2021

BETWEEN:
Union Bank of India, No.6-1-67/14, First Floor, Saifabad, Hyderabad .....PLAINTIFF
Vs.
Kum. K.Grace and others .....DEFENDANTS

To,
1..K.Grace D/o. B.D.Sharamma, Age:Major, Plot No. 102, Anjana Towers, Mallapur, Secunderabad-500076
2.Mrs.B.D.Sharamma W/o.Krupaiah Age:Major, Plot No. 102, Anjana Towers, Mallapur, Secunderabad-500076
3.P.Ravinder Reddy S/o P.Janardhan Reddy, Age:Major, Plot No.67/B.Haripuri Colony, R.K.Puram,Diluskhnagar-500035
.....DEFENDANTS

Please note that the above case is filed against you for recovery of money Rs. 1,64,702/-(Rupees One Lakh Sixty Four Thousand Seven Hundred and two Only) plus interest. The case is posted to 6.12.2023 for your appearance. You are directed to appear on **6.12.2023 at 10.30 AM** before the said court either in person or through Advocate. If you are failed to appear the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

R.V.SUBBA RAO,
ADVOCATE
No. F-132, 1st Floor, Down town Mall, Lakdikapool, HYDERABAD 500004
COUNSEL FOR PLAINTIFF
Ph:9246501145
email: srinadhar@gmail.com

LOST OF DOCUMENT

It is hereby informed to the General Public that the Original Property Documents Bearing Regd **No. 6401/2001 and No.6402/2001,** both had registered in the name of **CITU, A.P.Committe,** represented by Sri M.A.Gaffur, S/o Mulla Abdul Azeez and Sri S.Veeraiah, S/o Sunkari Badraiah were lost from Sri S.Veeraiah, S/o Sunkari Badraiah on the way from RTC X Roads to Chikkadapally on 10-10-2023 while travelling. **If it is found, please inform us at:**

Cell: 9490098026

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM VI ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT : UPPAL
AT : L.B.NAGAR
O.S.NO. 683 OF 2023

Between:
Mrs. Sri. Sappidi Sudershan Reddy .....Plaintiff
AND
The Tahasildar Officer, Medipally Mandal & others .....Defendants

To
All Concerned .....Defendants No. 2

NOTICE

Please take notice that the Plaintiffs herein have filed the above suit against the Defendants for declaration of title and to declare the plaintiffs are the legal heirs of Late Smt. Sappidi Padma, who is the absolute owner and possessor of the below mentioned property. The above case is posted to on 24-11-2023 for any objection. Therefore the general public are hereby informed that if anybody having objections, you may appear before the Hon'ble II Addl. Junior Civil Judge cum VI AMM, Medchal Malkajgiri District, Uppal, at L.B.Nagar on **24-11-2023 at 10:30 A.M.** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE PROPERTY

All that piece and parcel of Open Plot No. 17, in Survey Nos. 22,23,24,25, admeasuring 200 sq. Yards, or 167 Sq. Mtrs., Situated at Medipally Village, G.P. Peerjadiguda, Medipally Mandal (formerly Uppal Mandal) Medchal Malkajgiri District (formerly Ranga Reddy District), and bounded by: **North**: Plot No.18, **South** :30' Road **East** : Plot No. 22 **West** : 20' Road

//BY ORDER OF THE HON'B LE COURT//

M/s.BOINI ANAND,
Advocate
R/o. Flat No. 404, Balaji Residency, Gokul Nagar, Tarnaka, Hyderabad-500 017
Cell No. 9573263152

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లోకి బాటసింగారం మాజీ ఉప సర్పంచ్



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం మాజీ ఉప సర్పంచ్ సాలం ఖాన్ బీఆర్ఎస్ వీడి మంగళవారం తన అనుచరులతో కలిసి ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక మధుసూదన్‌రెడ్డి, బాటసింగారం ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బుర్ర మహేందర్ గౌడ్, భాస్కరా చారి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు రావడం శుభ పరిణామం



నవతెలంగాణ - సిటీబ్యూరో

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎంత మంది ఎన్ని కుయుక్తులు పన్నినా అన్ని మబ్బులు తొలగించుకొని బయటికి వచ్చిన చంద్రుడిలా చంద్రబాబు నాయుడు బయటికి రావడం శుభ పరిణామం అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు సాయిబాబా అన్నారు. 53 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడికి కోర్టు మధ్యంతర బెయిలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కవాడిగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుని, చంద్రబాబు ఆయురారోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... చంద్రబాబు ఆత్మస్థైర్యానికి, మనో నిబ్బరానికి, శారీరకంగా ఆయనకున్న దఢత్వానికి మరొకసారి దేవుడికి కతజ్ఞతలు తెలియచేసారు. అంతిమంగా గెలిచేది న్యాయమేనని రుజువు కాబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, నాయకులు పి.శ్రీనివాస్ గౌడ్, యువత శ్యామ్, భవాని శ్రీనివాస్, జి.యాదగిరి రావు, ఎస్.ప్రకాష్, చంద్రమోహన్ గౌడ్, వైఎల్. నర్సింహా గౌడ్, వెంకటేష్ చౌదరి, సుధాకర్, రాజు, యాదగిరి, రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్ నగర్‌లో
టీడీపీ సంబరాలు



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులో బెయిల్ వచ్చిన సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లో మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇంచార్జి ఎస్వీ కృష్ణ ప్రసాద్ వచ్చే ఎన్నికలో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన రూ.13,66,000 నగదు

నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ పోలీసులు మంగళవారం చింతలకుంటలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కందాల శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, మూర్తి అనే వ్యక్తుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారి వద్ద నుంచి రూ.13,66,000నగదును స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌కు ఎస్.పి క్రాంతి కుమార్ రాజీనామా



నవతెలంగాణ - ధూల్ పేట్

యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్, హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఎస్.శైలజ దంపతులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ తన తండ్రి ఎస్.పాండురంగా రావు కాంగ్రెస్‌లో 1979లో చేరిన నాటి నుండి 2001(మరణం) వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. 1994లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి చెందిన తన తండ్రి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఇంకా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేశారని గుర్తుచేశారు. తాను 2002 నుండి కాంగ్రెస్ పార్టీలో ఎస్.ఎస్.యూ.ఐ, యువజన కాంగ్రెస్‌లో అసెంబ్లీ, నగర, రాష్ట్ర కమిటీలో వివిధ హెూదాలో పనిచేసినట్టు తెలిపారు. తనతో పాటు తన భార్య ఎస్.శైలజ 3 సార్లు యువజన కాంగ్రెస్ ఇంటర్నల్ ఎలక్షన్స్‌లో పాల్గొని ఎన్నికై, ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పార్టీ బలోపేతం కోసం తన వంతుగా సహాయ, సహకారాలు అందించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తమ కుటుంబం నాలుగు దశాబ్దాలుగా పని చేసిందన్నారు. ప్రస్తుత తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో టీ-కాంగ్రెస్ కాస్త టీడీపీ కాంగ్రెస్‌గా మారిందన్నారు. ఎన్నో ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు, బీసీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు పార్టీ టికెట్స్ ఇవ్వకుండా సర్వేల పేరిట మాజీ టీడీపీ నాయకులకు, పారాచూట్లకు పెద్ద పీట వేయడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు తెలియని వారికి కూడా టికెట్‌లు ఇవ్వడం బాధాకరమన్నారు. మేం 2014, 2018 ఎన్నికలో చాంద్రాయణగుట్ట నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించడం జరిగిందని, కానీ ఈ సారి ఎన్నికల్లో తాము పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేయలేదన్నారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్‌పై శ్రేయోభిలాషులతో కలసి నిర్ణమం తీసుకుంటానని పేర్కొన్నారు.

క్రీడాకారులందరూ విజయం స్ఫూర్తితో ఉండాలి : ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

క్రీడాకారులందరూ విజయం స్ఫూర్తితో ఉంటూ ఆడాలని ఆర్ ఆర్ బీపీ వైస్ చైర్మన్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మెంటన్ అకాడమీ వేదికగా మంగళవారం జరిగిన యూనిక్స్ సన్ రైస్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్-13 ర్యాంకింగ్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్నారు.

ఈ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర సెట్లర్స్ బాలిక సింగిల్స్ విభాగంలో హంసిని చదరం, డబుల్స్ విభాగంలో అవని విక్రమ్, లక్ష్మీ సాయి ఆరాధ్య, బాయిస్‌లో ఉదయ్ కలిగిరి, శ్రీ చేతన్ సాయి విజేతలుగా నిలిచారు. అనంతరం గెలిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ చాముండేశ్వరినాథ్, రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు, బ్యాట్ జాయింట్ సెక్రెటరీ యూవీఎన్‌బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కోశాధికారి కే.వంశీధర్, ఆఫీస్ సెక్రటరీ బ్యాట్ పీవీఎల్ కుమార్ పాల్గొన్నారు.



వాకర్స్‌తో సుధీర్ రెడ్డి సమావేశం

నవతెలంగాణ - హయత్‌నగర్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాకర్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ చెరువును అన్ని విధాలుగా సుందరీకరణ చేశానని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న యోగా షెడ్‌ను తామే నిర్మించినట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజక వర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వాకర్స్ సభ్యుల మద్దతు మీకు తప్పకుండా ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో గడప గడపకూ ప్రచారం



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మై హెూమ్స్, వేంకటాద్రి టౌన్షిప్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షుడు కందాడ సురేందర్ రెడ్డి.. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి, మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బూత్ కన్వీనర్ మర్రి కృష్ణారెడ్డి, 8 వార్డు అధ్యక్షులు కందాడ నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఇబ్రహీపట్నం యువ నాయకులు మర్రి తిరుమల్ రెడ్డి, మర్రి రవీందర్ రెడ్డి, ఎల్మటి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాట్ల శ్రీనివాస్, మై హెూమ్స్ అధ్యక్షులు కళ్లెం బుచ్చి రెడ్డి, కార్యకర్తలు మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ప్రచారంలో కర్ణాటక ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఎల్బీనగర్



ఎల్బీనగర్ నియోజక వర్గంలోని చైతన్యపురి డివిజన్ బీజేపీ బూత్ వర్కర్స్ సమావేశం మంగళవారం దిల్‌సుఖ్ నగర్‌లోని హెూటల్ బృందవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి, బెంగళూరు సిటీ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు మాట్లాడారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామా రంగా రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎల్బీనగర్‌లో పది మంది కార్పొరేటర్స్ ఉన్నారని గుర్తు చేశారు. అన్ని డివిజన్‌లలో బీజేపీ మెజారిటీ వస్తుందన్నారు. ప్రతి బూత్ కమిటీలో ఉన్న నాయకుడు క్రమ శిక్షణతో ఎన్నికలలో పని చేయాలని గుర్తు చేశారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసిన చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తాను కర్ణాటక ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

నాగోల్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ - నాగోల్

రాబోయే ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్ నుండి జైపూర్ కాలనీ బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తా నుంచి జీఎస్ఐ వరకు నాగోల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎల్బీనగర్ అదనపు డీసీపీ కోటేశ్వరరావు, ఎల్బీనగర్ ఏసీపీ జానకి రెడ్డి నేతృత్వంలో నాగోల్ ఎస్ హెచ్ఓ సి.వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎస్ హెచ్ఓ అంజిరెడ్డి, చైతన్యపురి ఎస్ హెచ్ఓ నాగార్జున, సరూర్ నగర్ ఎస్ హెచ్ఓ శ్రీనివాసులు, పలువురు డీఐలు, డీఎస్ఐలు, ఎస్ఐలు, కేంద్ర బలగాలతో పాటు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇప్పటివరకు రూ.44 కోట్లు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్‌కు 48 గంటల ముందు ఎటువంటి ప్రచారం నిర్వహించ కూడదన్నారు. ఏజెంట్లు, అభ్యర్థులు పెద్ద మొత్తంలో నగదును తీసుకెళ్లకూడదని, ఇతర పార్టీల పోస్టర్లను తొలగించకూడదని తెలిపారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. ఎన్నికల సమయంలో లిక్కర్‌ను పంపిణీ చేయకూడదని తెలిపారు. నవంబర్ 3వ తేదీన రిటర్నింగ్ అధికారులు ఫారం-1 ద్వారా నోటిఫికేషన్ జారీచేసే నామినేషన్ల స్వీకరణ చేపడతారని తెలిపారు. నామినేషన్ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకోవచ్చు అని తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుండి నవంబర్ 10వ తేదీ వరకు పనిదినాల్లో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అఫిడవిట్ లోని అన్ని కాలమ్స్ ను తప్పనిసరిగా నింపాలని తెలిపారు. నామినేషన్ పత్రాలను ఆన్ లైన్ ద్వారా కూడా స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ పత్రాలు అభ్యర్థి కానీ, ప్రపోజల్ కానీ, ఎలక్షన్ ఏజెంట్ కానీ ఆథరైజ్డ్ పర్సన్ అందించవచ్చని తెలిపారు. హార్డ్ కాఫీని మాత్రం అర్ ఓ సూచించిన తేదీన హర్డు కాఫీ సమర్పించాలని అన్నారు. నామినేషన్ వేసేటప్పుడు ఆర్.ఓ కార్యాలయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థులు తమ క్రిమినల్ రికార్డులను లీడింగ్ న్యూస్ పేపర్స్, టి.వి ఛానళ్లలో పబ్లిష్ చేయాలని తెలిపారు. అభ్యర్థితో పాటు ఆర్.ఓ కార్యాలయానికి మూడు వాహనాలు మాత్రమే పర్మిషన్ ఉంటుంది. నామినేషన్ ముగిసిన అనంతరం ఓటరు స్లిప్ లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి ౹ాతీశీబస్‌శీ ఎవ జశీవతీ' అనే అంశంతో స్టిక్కర్లు అతికించి అవగాహన కల్పించడంతో పాటు ఇంటికి కరపత్రాల ద్వారా ఓటు పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ను నోడల్ ఆఫీసర్ ద్వారా సిబ్బంది పేర్లను స్వీకరించి వారికి అందజేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో వినియోగించే పోస్టర్లు, బ్యానర్లు తదితర సామాగ్రిపై రేట్ చార్ట్ ప్రకారంగా ఖర్చులు జమ చేయాలని అన్నారు హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల ఆర్.ఓల ఫోన్ నెంబర్లు పొలిటికల్ ఏజెంట్లకు ఆర్.ఓ ద్వారా ఈ.వీ.ఎం ల పనితీరు పై అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీ లు కోరగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యక్రమాలు చేయొద్దని తెలిపారు. కేసీఆర్‌పై ఫిర్యాదు అనేది నా దృష్టికి రాలేదన్నారు. ప్రగతీ భవన్ వ్యవహారంలో ఇతర అధికారులకు, కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చామన్నారు. ఎన్నికల డ్యూటీ వేసిన వారు విధులకు రాకపోతే నోటీసులు జారీచేస్తామన్నారు. 31తో కొత్తగా ఓటరు నమోదు ముగిసిందని, నవంబర్ 10లోగా ఫైనల్ లిస్ట్ ప్రకటిస్తామన్నారు. ఇప్పటి వరకు 44కోట్లు సీజ్ చేశామన్నారు. 27వేల లీటర్ల లిక్కర్, 1024 కిలోట డ్రగ్స్, గంజాయినీ సీజ్ చేసినట్టు తెలిపారు.



ప్రచారంలో కాంగ్రెస్‌కు లభిస్తున్న మద్దతు

- కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట నియోజకవర్గంలో ప్రచారానికి వెళ్తే కాంగ్రెస్ పార్టీకి మంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. మంగళవారం ఆయన అన్ని డివిజన్ల అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ మలక్ పేట్ నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ప్రజలందరికీ వివరించాలన్నారు. ఎక్కడ చూసినా ఎంఐఎంకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధిలో మలక్ పేట్ నియోజకవర్గం వెనుకంజలో ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. ఎంఐఎంను ఓడించే శక్తి కాంగ్రెస్‌కే ఉందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, ఓల్డ్ మలక్‌పేట అధ్యక్షుడు ఎండీ షకీల్, అక్బర్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు మహేష్ కుమార్, ఆజంపురా అధ్యక్షుడు రాహుల్ సింగ్, చావ్ నీ అధ్యక్షుడు నూర్ మహ్మద్ ఖాన్, నాయకులు రాజశేఖర్ రావు, మదన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్లేష్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ(జీఎస్ఐటీఐ) కార్యాలయంలో సీనియర్ జియాలజిస్ట్, ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ గంజికి డాక్టరేట్ లభించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవం వేదికపై యూనివర్సిటీ వైస్ చాన్సులర్ డి.రవీందర్ చేతుల మీదుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టాను అందుకున్నారు. డాక్టర్ మల్లేష్ గంజి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని అనార్థోసిటిక్ శిలల భూరసాయన అంశాలు, వాటి ఉద్భవం సంబంధిత విషయాలపైన ప్రొఫెసర్ ఎంఎన్ రెడ్డి (రిటైర్డ్) పర్యవేక్షణలో ఎమెరిటస్ ప్రొఫెసర్ సి.లీలానందం(రిటైర్డ్) మార్గదర్శ కత్వంలో పరిశోధన చేశారు. 2011లో తన పీహెచ్‌డీని నమోదు చేసుకొని గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్ (సీనియర్ భూవిజ్ఞాన శాస్త్రవేత్త), అధ్యాపకులుగా.. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, గనుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంలో విధులు నిర్వహిస్తూనే పరిశోధన చేసి ఈరోజు డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.



సబితమ్మను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ 2వ డివిజన్ పరిధిలోని ఎస్ఎస్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలితకృష్ణలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కుంచె నాగేందర్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు సంరెడ్డి శేకర్ రెడ్డి, ఆర్.తూఫాన్ రెడ్డి, ే క. రోహిత్ రెడ్డి, ఎం. తిర్మల్ రెడ్డి, సి.రాంరెడ్డి, బి.గణేష్, ఎం.దర్శన్, బి.ప్రదీప్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



'బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలకు భరోసా'

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు భరోసా అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ మురుకుంట్ల ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కే పురం డివిజన్‌లోని అల్కపురిలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆ అభివృద్ధిని చూసే ప్రజల్ని ఓటు అడుగుతున్నామని పేర్కొన్నారు. మరి ప్రతి పక్షాలు ఏ మొహం పెట్టుకొని ప్రజల ముందుకు ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. సబితమ్మ చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ తననే గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ ప్రచారంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, శ్రీనివాస్, శేఖర్, శ్యామ్ గుప్త, శ్రీమన్నారాయణ, శ్రీరాములు, జగన్, జాహెద్, బాలుశ్రీ, వెంకటేష్ గౌడ్, రమేష్, పటేల్ సునీత రెడ్డి, లిక్కి ఊర్మిళ రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి, జహారా, లతశ్రీ, యాదమ్మ పాల్గొన్నారు.

నిజమే గెలిచింది : టీడీపీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి



నవతెలంగాణ - చైతన్యపురి

అక్రమ కేసులో అరెస్టు అయిన టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి ఎస్వీ కృష్ణ ప్రసాద్ స్పందిస్తూ నిజం నిప్పులాంటిదని, అంతిమంగా నిజమే గెలిచిందన్నారు. ఈ సందర్భంగా చైతన్యపురిలోని ఎల్బీనగర్ పార్టీ కార్యాలయం ఎదుట బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన ఆపద సమయంలో చంద్రబాబుకు అండగా ఉన్న ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షుడు టీడీపీ ఎం.సునీల్ బాబు, మురళీధర్ రెడ్డి, చంద్ర శేఖర్, విజయ్, గిరి, రజనీకాంత్, మహేష్, సాయి కుమార్, మెళ్ళం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీరాములు యాదవ్‌ను గెలిపించండి'

నవతెలంగాణ - బడంగ్ పేట్

బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన కోరారు. ఈ మేరకు మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాదర్ గుల్ గ్రామంలోని 8వ డివిజన్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి అందెల శ్రీరాములును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

c m y k

పోరాట పటిమ చూపిన
ఘన చరిత్ర ఏఐటీయూసీది



• రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

ఏఐటీయూసీ 103 వసంతాలు పూర్తి చేసుకొని 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ మండల ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం అడ్డాపైన రమావత్ సక్రునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని చెప్పారు. 1920 అక్టోబర్ 31 బొంబాయిలో ఏర్పాటైన ఈ సంఘం స్వతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని ఏకతాటిపై నడిపించిందని గుర్తుచేశారు. ఇప్పటికీ కార్మికుల హక్కుల కోసం నిర్విరామంగా పోరాటం చేస్తోందని కొనియాడారు. కార్మికులను సంఘటితం చేస్తూ, వారికి జరుగుతున్న అన్యాయాలను ఎత్తి చూపుతూ, పోరాటపటిమ చూపిన ఘనచరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, కృష్ణ, ఆటోట్రాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అంకన్న, శ్రీధర్‌రెడ్డి, జానీ, విమల, సౌజన్య, నాగేష్, బీచుపల్లి పాపన్న, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కేంద్రంలో, కుంట్లూర్ రాజీవ్ గృహ కల్ప, రావి నారాయణరెడ్డి కాలనీలో ఏఐటీయూసీ అనుబంధ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో కార్మిక



నాయకులు దాసరి ప్రసాద్ సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు తోడు నీడగా ఎర్రజెండా ఉంటూ.. వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హక్కులు పొందేవిధంగా కార్మిక సంఘాలు కృషి చేస్తాయని తెలిపారు. అలాగే ప్రతి కార్మికుడు లేబర్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ఏ ఆపద వచ్చినా కార్మికునికి ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాలచారి, నాయకులు గణేష్, దాదిమల్ల నారాయణ, కాశీం, బాలస్వామి, పుల్లయ్య, నిరంజన్, నవనీత, అరుణ, దేవమ్మ, మధు, వినోద్, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వరయ్య, పాషా, వెంకటేష్, రాములు, మల్లేష్, వెంకన్న, శీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపరులు ఆర్థికంగా బలోపేతం కావాలి



• ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - నాగోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, గొర్ల కాపరులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని ఎక్కి మల్లేశం ఫంక్షన్ హాల్లో జరిగిన ఎల్బీనగర్ నియోజకవర్గం ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుమ సంఘ సభ్యులు సభ్యులు మాట్లాడుతూ మా అందరి మద్దతు సుధీర్‌రెడ్డికి ఉంటుందన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కురుమ సంఘ భవనం కోసం కోకపేట నందు స్థలం ఇచ్చారన్నారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకు మాంసాన్ని దిగుమతి చేసుకున్న తెలంగాణ..ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందన్నారు. రైతు బిడ్డ సీఎంగా ఉండడంతో అన్ని వర్గాల ప్రజల సాధక బాధకాలు ఎరిగిన వ్యక్తిగా, బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి చేసే విధంగా పథకాల రూపకల్పన చేస్తున్నారని కొనియాడారు. ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని కూడా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశానన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, దయానంద్ గుప్తా, పలువురు కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ బాన్సువాడ యూత్ అధ్యక్షుడిగా వెంకటేష్

నవతెలంగాణ - నాగోల్



కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజక వర్గం ఐవీఎఫ్ యూత్ అధ్యక్షుడిగా చిదుర వెంకటేష్ నియామకమయ్యారు. హైదరాబాద్ నారాయణగూడ సెంట్రల్ ఆఫీస్‌లో నియామక పత్రాన్ని నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళి గుప్త, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త మంగళవారం వెంకటేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పబ్బా శేఖర్, యూత్ అధ్యక్షులు కట్ట రవి కుమార్, అడ్వైజర్ సత్య నారాయణ, రాష్ట్ర కల్చరల్ కమిటీ చైర్మన్ కటకం శ్రీనివాసులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబు పాండు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్, ఇతర ఐవీఎఫ్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి : రాచకొండ షీ టీం డీసీపీ



నవతెలంగాణ - హయత్‌నగర్

వేధింపులకు గురైన మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ షీ టీం డీసీపీ ఉషా విశ్వనాథ్ సూచించారు. మంగళవారం ఎల్బీనగర్‌లోని ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని వెల్లడించారు. మహిళలను వెంబడిస్తూ, వేధించే పోకిరీలను సాక్ష్యాధారాలతో సహ పట్టు కొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నట్లు వివరించారు. రాచ కొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 66 మందిని (మేజర్స్-34, మైనర్స్ -32)షీ టీమ్స్ సిబ్బంది అరెస్టు చేసినట్లు తెలిపారు. గత నెల సెప్టెంబర్ 16 నుండి 30 వరకు10 ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. ఫోన్ల ద్వారా వేధించినవి-28, వాట్సాప్ కాల్స్, మేసేజ్ ద్వారా -26, సోషల్ మీడియా యాప్ ద్వారా-25, నేరుగా- 21..వాటిలో క్రిమినల్ కేసెస్-13, పెట్టి కేసెస్ -37, కౌన్సెల్లింగ్ - 50 కేసులు నమోదు చేశామన్నారు.

మహిళా డాక్టర్‌ను వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

బోడుప్పల్‌లో నివాసముంటున్న ఓ మహిళా డాక్టర్‌ను తనతో ఫ్రెండ్ షిప్ చేయాలని, ప్రేమించాలని నిందితుడు వేధించాడు. బాధితురాలైన డాక్టర్ ఒప్పుకోకపోవడంతో నిందితుడు ఆమె పని చేస్తున్న హాస్పిటల్‌కు వెళ్లి, అందరి ముందు ఇష్టం వచ్చినట్లు తిట్టి కొట్టాడు. ఈ విషయంపై షీ టీమ్ మల్కాజిగిరిని సంప్రదించి, నిందితుడిని అదుపులోకి తీసుకొని మేడిపల్లి పోలీసుస్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేశారు. తర్వాత జైలుకు పంపించినట్లు తెలిపారు.

బాధితురాలి తల్లిదండ్రులను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

వలిగొండలో నివాసముంటున్న బాధితురాలు ఇంటర్మీ డియట్ చదువుతుంది. నాలుగేండ్లుగా పరిచయమున్న నిందితుడు ఆమెతో స్నేహంగా మాట్లాడుతుండేవాడు. ఈ సమయంలో ఆమె ఫోన్‌లోని ఫోటోలు తీసుకున్నాడు. తర్వాత తనను ప్రేమించాలని, లేదంటే చంపేస్తానని బెదిరించాడు. దీంతో బాధితురాలు కాలేజీకి వెళ్లడం మానేసింది. నిందితుడు ఇక్కడితో ఆగకుండా బాధితురాలి తల్లిదండ్రులకు కూడా ఫోన్ చేసి బెదిరించాడు. వారు వెంటనే షీ టీమ్ చౌటుప్పల్‌ను సంప్రదించగా..నిందితున్ని అదుపులోకి తీసు కొని వలిగొండ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

ప్రేమ పేరుతో వేధింపులు..

భువనగిరిలో నివాసం ఉంటున్న ఓ బాధితురాలితో నేర స్తుడు చనువుగా ఉంటూ వీడియోలు, ఫోటోలు దిగాడు. తర్వాత తనను ప్రేమించాలని ఒత్తిడి చేశాడు. ఇంకా తాను చెప్పిన చోటికి రావాలని, రాకపోతే చంపేస్తానని బెదిరించాడు. నిందితున్ని అదుపులోకి తీసుకొని, భువనగిరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

మెట్రో ట్రైన్‌లో డెకాయ్ ఆపరేషన్..

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ప్రయాణిస్తున్న (6) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించారు.

డెకాయ్ ఆపరేషన్..

షీ టీమ్ కుషాయిగూడ ఏరియాలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి.. రోడ్డు మీద వెళ్తున్న ఆడపిల్లలను వేధిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్న 9 మంది, అలాగే వనస్థలిపురం, మల్కాజ్ గిరి ఏరియాలో ఆరుగురు పోకిరీలను, అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళలు వేధింపులకు గురైనపుడు వెంటనే షీ టీమ్స్‌ను, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా, లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ఏరియా - 8712662598, చౌటుప్పల్ ఏరియా- 8712662599, ఇబ్రాహీం పట్నం- 8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ ఏరియా - 8712662602, మల్కాజిగిరి ఏరియా- 8712662603, వనస్థలిపురం ఏరియా- 8712662604 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పరశురాం,అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా

• ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ నగర్ వడ్డెర బస్తీ తదితర ప్రాంతాలలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి తనను గెలిపించాలని నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

119 అసెంబ్లీ స్థానాల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ పోటీ



● పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా షేక్ మహమ్మద్ ఖలీమ్ ఉద్దీన్‌ను ప్రకటించారు. అనంతరం ఎన్నికల పోటీ అభ్యర్థులు మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా రాథోడ్ దిలీప్ కుమార్, ముషీరాబాద్ సంతోష్ కుమార్‌లకు బీ-ఫామ్ అందజేసి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు విద్య, ఉద్యోగ, తదితర రంగాల్లో 12 శాతం రిజర్వేషన్ల కోసం త్వరలో దేశవ్యాప్త చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్లు దాటిన వారికి, వృద్ధాప్య, వికలాంగుల, వితంతువుల పెన్షన్ రూ.7,500 ఇస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల రుణ మాఫీ చేస్తామని, రైతు భరోసా తీసివేసి వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, పరిశ్రమల స్థాపనకు విదేశీ పెట్టుబడులను తెప్పించి వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు.గ్యాస్ రూ.350కి తగ్గించి ఏడాదికి 12 సిలిండర్లు ఇస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా వైద్యం అందిస్తామని చెప్పారు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన విద్యార్థులకు నెలకు రూ.10 వేల నిరుద్యోగ భృతి, వడ్రంగి, గీత కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల వివాహానికి రూ.5 లక్షలు ఇస్తామని, జమీందారు భూ వ్యవస్థను రద్దు చేసి వక్ఫ్ బోర్డ్, దేవాలయ భూములను ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 200 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణం కోసం రూ.10 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఇంచార్జిలు సయ్యద్ సైదా, బాబర్ షేక్, షేక్ బాషా, సలహాదారులు అమీర్ అస్లాం మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నారాయణ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావిద్ ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ చైతన్యపురి నారాయణ విద్యాసంస్థల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వైభవ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది కారణమని వారు తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు దాహం తప్ప విద్యార్థులకు మానసిక ధైర్యం చెప్పేవారు కరువయ్యారని మండిపడ్డారు. ప్రతిరోజు విద్యార్థులకు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు చదువు ఒత్తిడితో పాటు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కళాశాలలో మానసిక నిపుణులతో పాటు కళాశాల యజమాన్యం చెందిన వారు పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం నిబంధనలు ఉన్నప్పటికీ.. ఏ ఒక్క కళాశాలలోనూ పర్యవేక్షణ చేయడం లేదని వివరించారు. కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ, శ్రీచైతన్య మూసివేయాలని జావిద్ డిమాండ్ చేశారు. చనిపోయిన వైభవ్ కుటుంబానికి 20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నారాయణ విద్యా సంస్థల ఎదుట ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

సాహిత్యాన్ని సమాజాన్ని చదవండి..

● నవరచయితలకు సూచన..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



సాహిత్యాన్ని, సమాజాన్ని లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే రచనలు చేయాలని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం నవ రచయితలకు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు బుధవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఏర్పాటు చేసిన 'నేను- నా రచనలు' అనే కొత్త కార్యక్రమంలో ఆయన తొలి ప్రసంగం చేశారు. రెండు పూటలా జొన్న సంకటి, గొడ్డుకారానికి కూడా ఇబ్బంది పడ్డ కటిక పేదరికం, పుస్తకాలు, జత బట్టలు, బడి ఫీజులకు ఇబ్బందులు పడ్డ కాలంలో కష్టపడి చదివి ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకు ప్రతిభావంతునిగా రాణించడం వల్లనే వ్యక్తిగా, రచయితగా ఉన్నత స్థానానికి చేరుకున్నానని ఆయన తెలిపారు. 1980 సంవత్సరంలో 'మనిషి' అనే తొలి కథతో ప్రారంభించి ఇప్పటివరకు 300కు పైగా కథలు రాసి 12 సంపుటాలుగా ముద్రించానని, 30 నవలలు వెలు వరించానని, అనేక రచనలు ఇతర భాషల్లోకి అనువాదం కావడమే కాకుండా ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకో గలిగానని సలీం వివరించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ జీవిత పాఠాలే సలీంను గొప్ప రచయితగా, వ్యక్తిగా మలచాయన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు గొంతుకనిచ్చిన రచనలు సలీం కలం నుండి వెలువడ్డాయని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య సి కాసిం విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. సృజన కారులకు సామాజిక స్పృహ ఉన్నప్పుడే సాహిత్య ప్రయోజ నం నెరవేరుతుందన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ 'నేను-నా రచనలు' కార్యక్రమం నిరంతరం కొనసాగు తుందని, ప్రఖ్యాత కవి రచయితలు, పరిశోధకులు, విమర్శకులు తమ రచనల్ని గురించి, జీవితంలో సాధించిన విజయాలను గురించి తామే వివరిస్తారని అన్నారు.

ముషీరాబాద్ పోలీసులకు రివార్డ్

● అభినందించిన సిటీ కమిషనర్ సందీప్ శాండిల్య



నవతెలంగాణ-ముషీరాబాద్

కమీషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ సిటీ ముషీరా బాద్ పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి రివార్డ్‌ను అందచేసారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న చేధిస్తూ మతపరమైన హత్య కేసులో నిందితుడిగా ఉన్న రౌడీ షీటర్ మహ్మద్ మొయినుద్దీన్ ను, ముషీరాబాద్ పోలీసు స్టేషన్‌తో పాటు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడి పరారీలో ఉన్న మోస్ట్ వాంటెడ్ పేరుమోసిన రౌడీ షీటర్ మొహమ్మద్‌ను అలియాస్ లడ్డాఫ్ ను అరెస్ట్ చేయడంతో పాటు అనేక కేసులను చేధించారని సిటీ పోలీస్ కమిష నర్ సందీప్ శాండిల్య అభినందించారు.

రివార్డులు పొందిన వారి వివరాలు :

ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకట్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ పోలీస్ ప్రసాద్‌రెడ్డి, సబ్-ఇన్‌స్పెక్టర్ వై.చలపతి రెడ్డి, ప్రేమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కిశోర్, పిసిలు ప్రకాష్, జి.సాయి కుమార్ రివార్డులను అందుకున్నారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొని మహిళా మృతి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రైల్ ఢీ కొని గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసు లు తెలిపిన వివ రాల ప్రకారం.. లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఓ మహిళ పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వేగంగా దూసు కొచ్చిన రైలు ఢీకొంది. తీవ్ర గాయాలైన మహిళా ఘటనా స్థలిలోనే మృతి చెందారు. వివరాలు తెలియరాలేదు. మృతి దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

● కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పులు కోరుకుంటున్నారని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దోమలగూడలోని దోబీ ఘాట్, ఎంసి హెచ్ క్వార్టర్స్, ఈశ్వరమ్మ బస్తీ, అడ్వకేట్ కాలనీ, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో కలిసి అంజన్ కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయారన్నారు. ప్రతి ఒక్కరూ మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే అవినీతి పాలన అంతమవుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ పాదయాత్రలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్,కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు పి భాస్కర్, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, కేఆర్కే ప్రసాద్, పి. శాంతి కుమార్, సంజయ్ సింగ్ (తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్) గుర్రం శంకర్, మధుమతి, కవిత, ధర్మేందర్, లక్ష్మణ్, ప్రభాకర్, శేఖర్, చిరుకలి శంకర్ తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు కృషి చేయాలి

● భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

జాతీయ సమైక్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు సూచించారు. మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అనేక మతాలు, జాతులు, భిన్న సంస్కృతుల ప్రజలు ఉన్నప్పటికీ దేశ ప్రజలంతా భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రధాన మైన లక్షణంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో అనేక సంస్థానాలు, రాచరికపు రాజ్యాలతో ఉన్న ప్రాంతాలను ఇండియన్ యూనియన్ లో కలపడం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. రిపబ్లిక్ ఇండియా, ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజల ఐక్యతతోనే దేశానికి ఎంతో బలం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

పుట్ట పాండురంగయ్యకు ఓయూ డాక్టరేట్ ప్రదానం

నవ తెలంగాణ-అంబర్‌పేట:



బాగ్ అంబర్‌పేట, డీడీ కాలనీకి చెందిన పుట్ట పాండురంగయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఎక్స్పరిమెంటల్ స్టడీ ఆన్ మెకానికల్ ప్రాపర్టీస్ అండ్ ఫ్లెక్సరల్ బిహేవియర్ ఆఫ్ హై స్ట్రెంత్ జియో పాలిమర్ కాంక్రీట్ అనే అంశంపై ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ వి. భిక్షా పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనకు గాను పీహెచ్ డాక్టరేట్ పట్టా పొందారు. ఓయూ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ సమక్షంలో జరిగిన స్నాతకోత్సవ వేడుకల్లో డాక్టరేట్ పట్టాను అందుకున్నట్లు పుట్టపాండు రంగయ్య తెలిపారు. ఓయూ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ డి.రవీందర్, అడోబ్ సంస్థ సీఈఓ శంతన్ నారాయణ్ (యుఎస్ఏ)లు డాక్టరేట్ డిగ్రీ పట్టాను పాండు రంగయ్యకు అందజేశారు. అఖిల భారత పద్మశాలీ ఇంజనీర్స్ విభాగం సంఘం జాతీయ అధ్యక్షుడి గా పాండురంగయ్య సామాజిక సేవారంగంలో తనవంతు కృషి చేస్తున్నారు.

మనువాదుల పాలన నుంచి

రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకుందాం

- రాజ్యాంగానికి ప్రమాదకరమైన మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- ఓంకార్ వర్ధంతి సభలో వామపక్ష నేతలు పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యాంగానికి ప్రమాదకరమైన మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం.. మనువాదుల పాలన నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకుందామని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, ఎం సిపిఐ (యు) వ్యవస్థాపక నేత, మాజీ శాసనసభ్యులు, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగం అనే అంశంపై సభలు ముగింపు సందర్భంగా బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బి.ఎన్ హాల్‌లో మనువాదం రాజ్యంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు హాజరైన నాయకులు ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం బిజెపి ప్రభుత్వం అధికారం కొచ్చిన ఈ 10 సంవత్సరాలలో ఆర్ఎస్ఎస్ తన పరిపాలన చేస్తూ తన మనువాద పాలనతో దేశానికి ప్రమాదాన్ని తెచ్చి పెట్టిందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నిక కాబడ్డ చట్టసభలకు తన మనువాద విధానాలతో ప్రజాస్వామ్యాన్ని కూలదోసి విధానాన్ని అనుకుంటుందని మనువాద ధర్మాన్ని పెంచి పోషించే అనేక విధానాలను ప్రజల్లో చెప్పిస్తూ అశాస్త్రీయమైన విధానాలకు పెద్దపీట వేస్తుందని ఇది దేశానికి భావ స్వేచ్ఛకు ప్రమాదకరమన్నారు. కామ్రేడ్ ఓంకార్ జీవించి ఉన్నంతకాలం వామపక్షాల ఐక్యత సామాజిక శక్తుల ఐక్యతను ఆంక్షాంచి ఐక్యం చేశారన్నారు. ప్రస్తుత మనువాద బీజేపీని దాని బలపరిచే అన్ని పార్టీలను సంస్థలను ఎదిరించి పోరాటానికి ప్రస్తుత కర్తవ్యం ఓంకార్ ఆశించిన వామపక్ష ఐక్యత సామాజిక శక్తుల ఐక్యత తక్షణం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'ఆకుల క్రిష్ణారావుకు ఓయూ డాక్టరేట్ ప్రధానం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉస్మానియా విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఎక్స్పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ స్ట్రెంత్ అండ్ డ్యురబిలిటీ ఆఫ్ ప్లై యాష్, జీజీబీఎస్ బేస్డ్ జియో పాలిమర్ కాన్సరేట్ అండర్ ఏబియంట్ క్యూరింగ్ కండిషన్' అనే అంశంపై ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డి.రూపేష్ కుమార్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనకు ఆకుల క్రిష్ణారావు పీహెచ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ సమక్షంలో జరిగిన స్నాతకోత్సవ వేడుకల్లో డాక్టరేట్ పట్టాను అందుకున్నట్లు ఆకుల క్రిష్ణారావు తెలిపారు. ఓయూ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్, అడోబ్ సంస్థ సీఈఓ శంతన్ నారాయెణ్ (యుఎస్ఏ)లు డాక్టరేట్ డిగ్రీ పట్టాను ఆకుల క్రిష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్ణారావు మాట్లాడుతూ



తన జీవితంలో ఇది ఒక అపురూప ఘట్టమన్నారు. తన పరిశోధనకు, పర్యవేక్షణతో పాటు అడుగడుగునా ప్రేరణ కలిగిస్తూ ప్రోత్సహించిన ప్రొఫెసర్ డి.రూపేష్ కుమార్, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముషీరాబాద్ అభివృద్ధే గెలిపిస్తుంది

- ఎమ్మెల్యే ముఠాగోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

అభివృద్ధే నా గెలుపు అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పాటు అయిన నాటి నుండి ఇప్పటివరకు గెలుపొందిన ఏ ఎమ్మెల్యే కూడా చేయని అభివృద్ధిని తాను చేశానన్నారు. నియోజకవర్గంలో ప్రతి బస్తీలో, ప్రతి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రాకముందే చేతులెత్తేసిందని, తమ ఓటమిని ముందే గుర్తించిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై ఆత్మాయత్నం లాంటి ఘటన తెలంగాణలో ఎన్నడు చూడలేదన్నారు. ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జై



సింహ, ముచ్చుకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా తదితరులున్నారు.



జూబ్లీహిల్స్ డివిజన్ కార్యకర్తలతో బంజారా లేక్ వ్యూ ఫంక్షన్ హాల్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్

నవతెలంగాణ - బంజారా హిల్స్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపినాథ్. యూసఫ్ గూడా కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రాజ్‌బికుమార్ పటేల్ కలిసి యూసఫ్ గూడా డివిజన్ లక్ష్మీ నరసింహనగర్‌లోని వివిధ వీధుల్లో పాదయాత్ర చేస్తు ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలు లక్ష్మీ నరసింహ నగర్ ప్రజలకు అందజేసారు. ప్రచారానికి స్థానిక మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ప్రచారానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు పూర్తి మద్ధతు తెలుపుతు పాదయాత్రను విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాకబినర్సింగ్ దాస్, డివిజన స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బసవరాజు, వేణుగోపాల్, నాగరాజు, మన్సూర్ ఖాన్, సత్యనారాయణ, పేరుకు రవి, హాజర్, బాబి, కైసర్ జాన్, గీతా గౌడ్, ఉమామహేశ్వరి, మాధవి, స్రవంతి, రత్నకుమారి, కళ్యాణి, అరుణ, అమ్మాజీ, రమాదేవి, రేణుక, నూర్జహాన్, రేష్మ, దుర్గ, ప్రసన్న, సిహెచ్ సాయి లక్ష్మి, అశోక,



రజిని, విమల, శ్రీనివాస్, గోపాల స్వామి, శరత్, బొట్టు రవి, గణేష్, కనకయ్య గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వరరావు, ధర్మారావు, ఆదిల్, అబ్బు, శైలేష్, సంతోష్, వీరన్న, సత్తి మామ, ఫయాం, రాజేష్, చిన్ను, దత్తు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బంజారా హిల్స్

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ వచ్చినందుకు బంజారా హిల్స్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ టెస్ట్ భవన్ దగ్గర నాయకులు కార్యకర్తల సంబరాలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం నవంబర్ 01, 2023 www.navatelangana.com

ఎమ్మెల్యే దంపతుల ఇంటింటికి ప్రచారం



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలనీలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మైనంపల్లి వాణి దంపతులు సోమవారం రాత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలనీలో ప్రజలు హారతులతొ స్వాగతం పలికారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బీకే శ్రీనివాస్, బీ బ్లాక్ వెంకటేష్ యాదవ్, జీఎన్‌వీ సతీష్ కుమార్, సత్యమూర్తి, బ్రమ్మయ్య, బాబు, సత్యనారాయణ,సంపత్ రావు, శ్యామ్ రావు, రోజా రమణి, వెంకు,జేలెందర్ రెడ్డి, మహేందర్ గౌడ్,కిషోర్, బిక్షపతి,సంతోష్ రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

వారంటీ లేని గ్యారెంటీలను ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ లోని ఎంజీఎస్ గార్డెన్ లో 129- సూరారం డివిజన్ ప్రజా ఆశీర్వాద సభ మంగళవారం భారీఎత్తున నిర్వహించారు. ఈ సభకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ,కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మేధాశక్తి, చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను వెనక్కునెట్టి దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. 75 ఏండ్లలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడం చేతకాని బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చే ఎన్నికల్లో గెలిస్తే ఇది చేపడతాం, అది చేస్తామని చెప్పడం, సంక్రాంతి పండుగలకు వచ్చే గంగిరెద్దుల వలె ఎన్నికలప్పుడు ఇండ్ల ముందుకు వచ్చి చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రతిపక్షాల వారంటీ లేని గ్యారెంటీలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. కుత్బుల్లాపూర్ లో చేపట్టిన అభివృద్ధిని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రూపొందించిన మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని చేకూర్చాలని దిశానిర్దేశం చేశారు.

అనంతరం 129 - సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలీం ఖాన్, 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సలహాదారులు ఇక్బాల్ లతో పాటు వారి మిత్ర బృందంలోని 500 మంది సభ్యులు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , ప్రధాన కార్యదర్శి సిద్దిక్, యూత్ అధ్యక్షులు దొడ్ల శ్రీను, నాయకులు డాక్టర్ హుస్సేన్, ఫిరోజ్, మధు, సంక్షేమ సంఘం అధ్యక్షులు బషీరుద్దీన్, చెక్క సురేష్ బాబు, సుధాకర్ రెడ్డి, విట్టల్, గండయ్య, అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయండి

- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్, భవాని నగర్‌లలో మంగళవారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను చూసి మల్కాజిగిరి నియోజకవర్గంలో మరొకసారి బీఆర్ఎస్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు..



మాధవరం కృష్ణారావును గెలిపించండి

- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ - కూకట్ పల్లి

బీఆర్ఎస్ కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కష్ణారావును గెలిపించాలని కోరుతూ, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అవంతి నగర్ ఈస్ట్, అవంతి నగర్ తోటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పాటు ముందు, తర్వాత పరిస్థితులు బేరీజు వేసుకుని ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, మోహన్ రెడ్డి,దేవేందర్, రుద్రగౌడ్, చక్రపాణి , ఉదయ్, వినోద్ ,రాజ్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి,సత్యనారాయణ, విష్ణు, వీరబాబు, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ ,ధర్మయ్య శశి ,యాదగిరి, శేఖర్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా స్థాయి నాణ్యతతో తెలుగు టీ.వీ.సీరియల్స్



ప్రముఖ నటుడు మురళీ మోహన్

నవతెలంగాణ - కల్చరల్

నేడు సినిమా స్థాయి నాణ్యత తో తెలుగు టెలివిజన్ సీరియల్స్ ప్రసారం అవుతున్నాయని ప్రముఖ నటుడు మురళీ మోహన్ అన్నారు..రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శృతి లయ ఆర్ట్స్ అకాడమీ,సీల్ వెల్ కార్పొరేషన్ బండారు సుబ్బారావు, యూ బ్లడ్ అధినేత జగదీష్ సారథ్యం లో టీ.వీ. నటీనటులకు విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి పురస్కార ప్రదనోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా మురళీ మోహన్ పాల్గొని ప్రదీప్, ప్రీతి నుగము, నగేష్, ఢిల్లీ రాజేశ్వరి, అనితా చౌదరి, పద్మా జయంతి,రామకృష్ణ, వైభవ్ సూర్య లకు పురస్కారాలు బహూకరించి మాట్లాడారు. గతం లో టీ.వీ.లో సినిమాల కోసం ఎదురు చూసేవారనీ నేడు సీరియల్స్ బ్రేక్ ఇస్తే వీక్షకులు బాధ పడుతున్నారని అన్నారు. ఉత్తమ నటులు తెలుగు సీరియల్స్‌లో ఎందరో ఉన్నారన్నారు అక్కినేని చదువు కోకున్న విజ్ఞాన ఖని అను కొనియాడారు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ అధ్యక్షత వహించిన సభ లో రఫీ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.. ఆమని స్వాగతం పలుకగా తులసీ రామ్ గాంధీ వ్యాఖ్యానం చేశారు కార్యక్రమానికి తొలుత ఆమనీ సుభాష్, శ్రీనివాస్ రాజన్ కల్యాణి తదితరులు పాడిన పాటలు శ్రోతలను పులకితుల చేశాయి



ప్రజాదరణ చూస్తుంటే లక్ష మెజారిటీ ఖాయం

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నేతృత్వంలో స్థానిక నాయకులతో కలిసి రాజు కాలనీ, మస్జీద్ గల్లీలు, చెరబండ రాజు నగర్‌లో బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలని గడపగపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గహలక్ష్మి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం చేసిన అభివద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పిస్తూ మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఏం చేయబోతున్నామో వివరిరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు స్పీడును ఏ పార్టీ తట్టుకోలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ టి. లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద రఫీ, డివిజన్ ఇంచార్జ్ సంజయ్ నేత, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ సీనియర్ నాయకులు కన్నేకంటి మల్లేష్, బసవరాజ్, భగత్ సింగ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి.సామ్రాట్, నాయకులు జేల్ల వెంకటేష్, బీసు వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

బీఆర్ఎస్‌లో చేరిన రెడ్డి కుటుంబీకులు

నవతెలంగాణ - కూకట్ పల్లి



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన సుమారు 200 మంది రెడ్డి కుటుంబీకులు సుజిత్ రెడ్డి, నెల్లూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా కేపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటున్న తాము, ఎమ్మెల్యే కష్ణారావు పని తీరు నచ్చి రాబోయే ఎన్నికలో తిరిగి ఆయనను గెలిపించుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. అల్లం జోజి రెడ్డి, రాయపు రెడ్డి, రాజా రెడ్డి, కార్తీక్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, లక్ష్మి రెడ్డి, సురేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి చేరారు.

మాతృ రుణం తీర్చుకోలేనిది

నవతెలంగాణ - కల్చరల్



మాతృ రుణం తీర్చుకోలేనిది అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంగారయ్య శర్మ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టీ.అర్. కళా మందిరంలో సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో మాతృ దేవో భవ పేరిట నృత్య సంగీత కార్యక్రమం జరిగింది. నాట్య గురువు రేణుక శిష్యురాలు స్వాతిక ల కూచిపూడి నృత్యం, బాలకామేశ్వర రావు గానం గురుస్వామి పేరడీ పాటలతో మాతృ వందనం జరిగింది. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బంగారయ్య శర్మ తల్లి విశిష్టతను వివరిస్తూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు కూడా అందరికీ మాతృ మూర్తి అని అభివర్ణించారు. సంస్థ అధ్యురాలు దేవ సేన మాట్లాడుతూ తమ మాతృ మూర్తి పేరిట గత 27 సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.వేదిక పై నిర్మాత రామ సత్యనారాయణ,కేంద్ర ఆదాయ పన్నుల శాఖ అధికారి రఘు కిరణ్, ఎదా శామ్యూల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆనంద రెడ్డిని అతిథులు సత్కరించారు